# వర్కింగ్ జర్నలిస్ట్
## సమాచార స్రవంతి

సంపుటి: 14
సంచిక: 03
మార్చి 2025
వెల: రూ. 5/-




విజయవాడలో ఫిబ్రవరి 28న జరిగిన ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశ దృశ్యం



# తుపాకి తూటాలకు బలయిన జర్నలిస్టు రాఘవేంద్ర





ఎ.అమరయ్య



వి.నవీన్‌రాజ్



కె.వేణుగోపాల్



గంట్ల శీనుబాబు

విజయవాడలో జరిగిన ఫెడరేషన్ కార్యవర్గంలో మాట్లాడుతున్న రాష్ట్ర నాయకులు



బి.ఎస్. ప్రసాదరావు



భక్తవత్సలం



టి.మద్దులేటి



కె.శంకరరావు



జయరాజ్



నాగేంద్ర



రత్నాకర్



తులసి



కె.కలిమిశ్రీ



కె.సుధాకర్



జబీర్



బి.గోరంట్లప్ప



రవికుమార్



డి.రవికుమార్



మహేష్



జయచంద్ర

# వర్కింగ్ జర్నలిస్ట్ సమాచార స్రవంతి

**సంపుటి: 14 మార్చి 2025 సంచిక: 3**


## లోపలి పేజీల్లో...


ఇంతకూ ఎవరు జర్నలిస్టులు? .............. 4

తుపాకి తూటాలకు బలయిన జర్నలిస్టు రాఘవేంద్ర ............ 6

వార్తలు రాసే జర్నలిస్టుకు రక్షణ అవసరం .............................. 9

క్లారా జట్కిన్ తెగువ ........................ 10

జర్నలిస్టు సమస్యలపై రాజీలేని పోరాటం ............ 11

సత్యశోధనలో జర్నలిజం .......................... 13

మీడియా నియంత్రణకు మీడియా కౌన్సిలా? ....................... 14

మీడియా కౌన్సిల్ ఏర్పాటు స్వాగతిస్తాం! ................................. 16

సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి ---------------- 19

జర్నలిస్టుల హక్కుల పరిరక్షణే ధ్యేయం ..................... 20

జర్నలిస్టు సంక్షేమం కోసం వంద కోట్లు ....... 21

కాల్షేతులు లేని సాహిత్యం ...... 24



సంపాదకులు

ఎ.అమరయ్య

వర్కింగ్ ఎడిటర్స్

ఎన్.కొండయ్య ఎం.ఎ.రవూఫ్

సంపాదకవర్గం

జి.ఆంజనేయులు ఎస్.వెంకట్రావు
వి.నవీన్‌రాజ్ ఎమ్. శ్రీనివాస్
బి.ఎన్.ప్రసాదరావు వి.గోపి
వి.రామారావు ఆర్.రామాంజనేయులు
బి. ఈశ్వరరావు కె.వేణుగోపాలరావు
టి.మద్దులేటి వి.భక్తవత్సలం
ఒ.శాంతి ఎస్.మురళీశంకర్
కె.ఎస్.శంకరరావు జి. శీనుబాబు
డి.మధుసూదనరావు

డిజైనర్:

PUBLISHED, PRINTED AND EDITED BY
G. Anjaneyulu on behalf of
Andhra Pradesh Working
Journalists Federation
H. No.1-7-9/A, Plot No.40, 402, Surabhi
Sapphire, Golconda 'X' Roads,
Musheerabad, Hyderabad-500 020, A.P.

PRINTED AT
Prajashakthi, M.B. Bhavan, Near RTC Cross
Roads, Hyderabad-500 020.

EDITOR
A.Amaraiah
e-mail:editorworkingjournalist@gmail.com,
Cell: 9347921291
RNI No. APMUL/2009/37690


# దినదిన గండంగా జర్నలిజం!

జర్నలిస్టు వృత్తి రోజురోజుకు దినదినగండం నూరేళ్ళాయుస్సులా మారుతోంది. ఏ సమాచారం ఇచ్చినా ఇబ్బందులు తప్పడం లేదు. లాభార్జన కోసం పాకులాడే యజమానులకు వంత పాడి జర్నలిస్టు వృత్తికి మరింత కళంకం ఆపాదించుకుంటున్న స్థితి. తెలంగాణ ముఖ్యమంత్రి అసలింతకూ ఎవరు జర్నలిస్టులు అని ప్రశ్నిస్తున్నారు. మరోపక్క పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ మొత్తం మీడియాను అంటే ప్రింట్, బ్రాడ్‌కాస్ట్, డిజిటల్ మీడియా అంతటినీ ఒకే ఛత్రం కిందకు తీసుకురావాలని ప్రతిపాదన చేసింది. ఈ ప్రతిపాదన జర్నలిస్టు సంఘాలకు ఒకింత సంతోషం కలిగించినా మరోపక్క ఎక్కడలేని భీతి ఆవరించుకుంటున్నది. ఈ ప్రతిపాదన మీడియా విస్తరణ మరింత సజావుగా సాగేందుకు ఉపయోగపడుతుందా? లేక మీడియాను పూర్తిగా ప్రభుత్వం తన చెప్పుచేతల్లో ఉంచుకునేందుకు చేస్తున్న ప్రయత్నమా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ మదిలో ఇటువంటి ఆలోచన వస్తే ముందుగా భాగస్వామ్య పక్షాల అభిప్రాయాలను, సూచనలను తీసుకుని ఉండాలి. అలాంటి ప్రయత్నం ఏదీ జరగలేదు. సమాజానికి సమాచారం ఇచ్చేందుకు ఎలాంటి అర్హత అక్కరలేదు. సెల్లున్న ప్రతివాడూ జర్నలిస్టే అని అభిప్రాయం సర్వత్రా ప్రబలుతోంది. ప్రచురితమయ్యే వార్తలకు సంబంధించి అభ్యంతరాలు, ఖండనలుంటే గతంలో వివరణలు ఇచ్చే పరిస్థితి ఉండేది. ఇప్పుడు అది పూర్తిగా మారిపోయింది. ప్రత్యేకించి పోలీసు శాఖ ప్రచురితమైన వార్తకు ఆధారం చెప్పండి, లేదంటే కేసులు తప్పవనడమే కాదు, కేసులు పెడుతున్నారు. అతిపెద్ద ప్రజాస్వామిక వ్యవస్థలో భిన్నాభిప్రాయాలు ప్రతిబింబించి కొనసాగాల్సిన స్థితి క్రమేణా కనుమరుగవుతున్నది. కర్ర ఉన్నవాడిదే బర్రె అనే సూత్రమే చెల్లుబాటవుతున్నది. అభివృద్ధి, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం, మానవ పురోగతి మున్ముందుగా సాగడానికి బదులుగా మందబలం ఉన్నవారి ముందు మోకరిల్లుతున్నది. మీడియా యజమానులు లాభార్జన ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగినంత కాలం, ప్రభుత్వాధినేతలు తాము పట్టిన కుందేటికి మూడేకాళ్లనే ఆలోచన మార్చుకోనంతకాలం జర్నలిజం వృత్తిని నమ్ముకుని బతికే బడుగు జర్నలిస్టులు అన్ని రకాల కష్టాలను ఎదుర్కొనేందుకు సంసిద్ధం కావాలి. మౌనముద్ర దాలుస్తున్న ప్రజాస్వామిక వాదులను, భావ ప్రకటనా స్వేచ్ఛ కోరుకునే ప్రతి ఒక్కరినీ జాగృతం చేసే బాధ్యత జర్నలిస్టులు స్వీకరించాల్సిందే. ప్రపంచంలో జరిగిన ప్రతి పోరాటంలో పీడితుల పక్షాన నిలిచేందుకు జనసమూహాన్ని సమాయత్తం చేసేందుకు ముందు పీఠిన నిలవాల్సింది జర్నలిస్టే. అందుకు మున్ముందుగా తోటి జర్నలిస్టులను సంఘటితం చేసేందుకు, సమరోన్ముఖుల్ని చేసేందుకు, సమాయత్తపరిచేందుకు సిద్ధం కావడమే మన ముందున్న తక్షణ కర్తవ్యం.

# ఇంతకూ ఎవరు జర్నలిస్టులు!?

**ఎవరు జర్నలిస్టులు? ఇది తెగని ప్రశ్నగా కొనసాగుతోంది. తెలంగాణ చట్టసభలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఈ ప్రశ్న లేవనెత్తారు. సహజంగా రాసే ప్రతివాడూ జర్నలిస్టే అని అభిప్రాయం సమాజంలో ప్రబలుతోంది. ఈ అంశంపై దేశంలోని వర్కింగ్ జర్నలిస్టులకు ప్రాతినిధ్యం వహిస్తున్న నేషనల్ అలయెన్స్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఎన్.ఎ.జె)తో పాటు ఆ సంఘానికి అనుబంధంగా ఉన్న పలు జర్నలిస్టు సంఘాలు వ్యక్తం చేసిన అభిప్రాయాలను మీ ముందుంచుతున్నాం.**

తెలంగాణ చట్టసభలో స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎవరు జర్నలిస్టులు? అనే ప్రశ్నను లేవనెత్తారు. ఈ అంశంపై అవసరమైతే ఒకరోజు చర్చ జరగాలని కోరారు. జర్నలిస్టు సంఘాలను కూడా ఇందులో భాగస్వాములను చేయాలన్నారు. ముఖ్యమంత్రి ఏ ఉద్దేశంతో ప్రస్తావించినప్పటికీ జర్నలిజాన్ని రక్షించుకునేందుకు, జర్నలిస్టును కాపాడుకునేందుకు ఈ చర్చ తోడ్పడుతుందనే ఉద్దేశంతో మా అభిప్రాయాన్ని తెలియజేస్తున్నాం.

మీడియాలో వస్తున్న మార్పులు, సమాజ అభివృద్ధికి తోడ్పడేందుకు వీలుగా ఉండేందుకు, పెడదారులు పట్టకుండా చూసేందుకు 1952 లో నాటి భారత ప్రభుత్వం జస్టిస్ రాజ్యాధ్యక్ష నేతృత్వంలో ప్రెస్ కమిషన్ ఏర్పాటు చేసింది. అ కమిషన్ సిఫార్సు లకు అనుగుణంగా అనంతర కాలంలో 1955లో వర్కింగ్ జర్నలిస్టుల చట్టం అమల్లోకి వచ్చింది. 1958లో పత్రికారంగంలో పనిచేసే వారి కోసం వేతనాల చెల్లింపు చట్టం రూపుదిద్దుకుంది. దేశంలోని పత్రికా రంగంలో పని చేసే వారందరికీ ఈ చట్టాలు శిరోధార్యాలు గా భాసిల్లాయి.

వర్కింగ్ జర్నలిస్టుల చట్టంలోనే ఎవరు జర్నలిస్టు, ఎవరు నాన్ జర్నలిస్టు అనే విభజన వారు చేసే పనిని బట్టి నిర్ణయిస్తూ నిర్వచించారు. ఈ రంగంలో పనిచేసే వారి జీతనాతాలు, ఇతర సదుపాయాలు తదితర అంశాలన్నింటినీ పరిశీలించి నిర్ణయించేందుకు వేజ్ బోర్డులను ఏర్పాటు చేశారు. పార్లమెంటు ఆమోదించిన వేజ్ బోర్డులను అమలు చేసే బాధ్యత ఆయా రాష్ట్ర ప్రభుత్వాల పై ఉంది. రాష్ట్ర ప్రభుత్వాలు పత్రికా యజమానులు, జర్నలిస్టులు, నాన్ జర్నలిస్టులు, ప్రభుత్వ అధికారులతో కూడిన త్రైపాక్షిక కమిటీల ద్వారా ఈ వేజ్ బోర్డు సిఫారసులను అమలు చేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించారు.

పత్రికారంగ సంతులనం దెబ్బతినకుండా సజావుగా సాగేందుకు వీలుగా ఈ వేజ్ బోర్డులు సమగ్రంగా ఉండేందుకు పత్రికా యాజమాన్య ప్రతినిధులు, జర్నలిస్టులు, నాన్ జర్నలిస్టుల ప్రతినిధులు, అధికారులతో భారత ప్రభుత్వం వేజ్ బోర్డు ఏర్పాటు చేస్తుంది. దేశంలోని వివిధ రాష్ట్రాలలో పర్యటించి ఆయా రాష్ట్రాలలోని పరిస్థితులను అధ్యయనం చేసిన అనంతరం వేజ్ బోర్డు తన సిఫారసులను రూపొందిస్తుంది. పత్రికా రంగంలోని భాగస్వామ్య పక్షాలన్నీ తమ అభిప్రాయాలను వెల్లడించేందుకు అవకాశం ఉంటుంది. లిఖితపూర్వకంగా తమ ప్రతిపాదనలను కూడా వేజ్ బోర్డు ముందు ఉంచవచ్చు. ఈ అన్ని అంశాలు పరిగణనలోకి తీసుకున్న అనంతరం వేజ్ బోర్డు సిఫారసులను తయారు చేస్తుంది. తయారు చేసిన సిఫారసులను పార్లమెంటు ఆమోదం పొందిన తరువాతనే చట్టరూపం దాలుస్తాయి.

పత్రికా రంగాన్ని ఒక క్రమ పద్ధతిలో నిర్వహించేందుకు సమాజ పురోభివృద్ధిలో జర్నలిస్ట లను భాగస్వాములను చేసేందుకు రూపొందించిన ఈ ఏర్పాటు వాస్తవంలో ఏ విధంగా అమలవుతోందో చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. స్వాతంత్రోద్యమ కాలంలో ప్రజలను చైతన్యవంతం చేయడంలో జర్నలిస్టులు అగ్రభాగాన నిలిచారు. అనంతర కాలంలో దేశం అభివృద్ధి పదంలో ముందుకు సాగేందుకు తమ వంతు కర్తవ్యాన్ని దీక్షతో నిర్వర్తించారు. ఆ దీక్ష, పట్టుదల, చిత్తశుద్ధి కొరబడడానికి కారణాలేమిటి అనేది ఇప్పటికయినా సమగ్రంగా చర్చించాల్సిన అవసరం ఉంది. గతంలో పరిమితమైన ప్రచురణ కేంద్రాలే ఉన్నప్పటికీ అపరిమితమైన ప్రజాదరణ పొందిన పత్రికారంగం మసకబారడానికి దారి తీసిన పరిస్థితులేమిటి, అందుకు బాధ్యులెవరు అనే విషయంపై చర్చ జరగాలి.

1980 తరువాత మీడియా రంగంలో అనేక మార్పులు వచ్చాయి. యజమానుల ధోరణి, ప్రభుత్వ వైఖరి మారాయి. యాజమాన్యాలు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని బహుళ ప్రచురణ కేంద్రాలను ప్రారంభించారు. సమాజ సంక్షేమాన్ని మించి వ్యాపార ధోరణి విస్తరించింది. అధికారంలో ఉండే రాజకీయ పక్షాలు తమ స్వప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని క్రమంగా యాజమాన్యాలకు వంతపలికే స్థితికి వెళ్ళిపోయాయి. ఫలితంగా పత్రికా రంగంలో పెను మార్పులు వచ్చాయి. జర్నలిస్టులు, నాన్ జర్నలిస్టు ల ఉద్యోగ భద్రత కొరవడి కాంట్రాక్టు పద్ధతితో పాటు రకరకాల పద్ధతులు ప్రవేశించాయి. చట్టబద్ధంగా యాజమాన్యాల నుంచి జీతనాతాలు, ఇతర సదుపాయాలు పొందే స్థితి పోయింది. జర్నలిస్టులు, నాన్ జర్నలిస్టుల మధ్య ఐక్యత అంతరించింది. ప్రభుత్వాల ప్రాపకంతో జర్నలిస్టులు కొద్దిపాటి సదుపాయాలు పొందే ప్రయత్నాలు మొదలయ్యాయి. జర్నలిస్టులకు ఆరోగ్య భీమా కార్డులు, బస్సు పాస్ సదుపాయం ఆ కోవలోకి వచ్చేవే.

తమ ఇతర వ్యాపారాల విస్తరణకు, లాభార్జనకు పెద్దపీట వేసిన యాజమాన్యాలు, తమ విధానాల ప్రచారానికి మీడియాని వినియోగించుకోవాలనుకునే ప్రభుత్వాలు పరస్పరం సహకరించుకొనే ధోరణి పెరిగి పోయింది. తమ స్వప్రయోజనాలను కాపాడు కునే క్రమంలో యాజమాన్యాలు, ప్రభుత్వాలు పత్రికా రంగ అభివృద్ధికి రూపొందించుకున్న చట్టాల అమలు పక్కన పెట్టేశాయి. ప్రభుత్వాలే చట్టాల అమలును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నాయి. ఫలితంగా మీడియాలో అభద్రతా భావం పెరిగింది. పలు అవ లక్షణాలు ప్రవేశించాయి.

ఈకాలంలో పత్రికారంగానికి జతగా బ్రాడ్ కాస్ట్ మీడియా విస్తరించింది. డిజిటల్ మీడియా రంగ ప్రవేశంతో సోషల్ మీడియా మరింతగా పెరిగింది. రాజ్యాంగంలో పేర్కొన్న పౌరులకు ఉన్న భావ ప్రకటన స్వేచ్ఛ తప్ప జర్నలిస్టులకు ఎటువంటి ప్రత్యేకమైన హక్కులు లేవు. సోషల్ మీడియా రంగ ప్రవేశం తర్వాత కేంద్ర ప్రభుత్వ సమాచార ప్రసార శాఖ కొన్ని నియమ నిబంధనలను రూపొందించింది. అవి ఈ రంగంలో పనిచేసే వారికి ప్రయోజనం కలిగించేవి కాదు, కేవలం అదుపు చేయడానికి ఉద్దేశించినవే.

కార్పొరేట్ శక్తులు వ్యాపార వర్గాలు రాజకీయ పార్టీలు రాజకీయ పార్టీల నాయకులు వ్యక్తులు సోషల్ మీడియాను తమ అవసరాలకు, ప్రచారానికి విస్తృతంగా వినియోగించుకుంటున్నారు. తమ స్వప్రయోజనాలే లక్ష్యంగా పెట్టుకొని చేస్తున్న ప్రచారం కారణంగా సోషల్ మీడియా బాధ్యతాయుతంగా వ్యవహరించటం లేదనే అపప్రద మోసే స్థితికి వెళ్ళిపోతోంది.

మీడియా రంగాన్ని మరింత సమర్థంగా, విశ్వసనీయంగా వినియోగించుకునేందుకు, దేశ పురోభివృద్ధికి బాటలు వేసేందుకు బలోపేతం చేయాల్సిన కేంద్ర ప్రభుత్వం అందుకు భిన్నంగా పత్రికారంగానికున్న రెండు చట్టాలను రద్దుల బాటలో చేర్చింది. జస్టిస్ గురుభక్షు మజీజియా వేతన బోర్డు సిఫార్సుల అమలు కేసులో సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలను కేంద్ర ప్రభుత్వం ఎంత మాత్రం పట్టించుకోలేదు. జర్నలిజం ఇతర పరిశ్రమలతో, వ్యాపారాలతో పోల్చదగినది కాదని, ఇది ప్రత్యేకమైన వృత్తి, విలక్షణమైనది కనుక ఈ రంగానికి ఉన్న చట్టాలను రద్దు చేయాల్సిన అవసరం లేదని చేసిన వ్యాఖ్యలు పెడచెవిన పెట్టింది.

కొంతకాలం జర్నలిస్టుగా పనిచేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ విషయాలు తెలియనివి కావు. ఈ పరిస్థితులన్నిటి నేపథ్యంలో జర్నలిజం వృత్తిగా కొనసాగేందుకు, జర్నలిస్టు లను రక్షించేందుకు వీలుగా తెలంగాణ చట్టసభ చర్చించాలని మేము కోరుకుంటున్నాం. అందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ చూపినందుకు అభినందనలు తెలియజేస్తున్నాం.

మీడియాలో కొందరు వాడుతున్న భాష పట్ల జర్నలిస్టులుగా మేం కూడా ఆవేదన చెందుతున్నాం. రాజకీయ నాయకుల ప్రోద్బలం కారణంగానే ఇటువంటి భాష వినియోగిస్తున్నారనే విషయం మీకు తెలియంది కాదు. రాష్ట్ర పరిధిలోని మొత్తం మీడియాను (ప్రింట్, బ్రాడ్ కాస్ట్, డిజిటల్, సోషల్ మీడియా) ఒకే చట్ట పరిధిలోకి తీసుకురావాలి. అందుకు గల అవకాశాలను అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం మీడియా కమిషన్ ను నియమించాలి. తెలంగాణ పరిధిలో గల వివిధ మీడియాల సంస్థల పరిస్థితిని స్థితిగతులను అధ్యయనం చేసి ఆ కమిషన్ నివేదికను రూపొందించాలి.

పండిట్ జవహర్ లాల్ నెహ్రూ ప్రధానిగా ఉన్న సమయంలో 1952లో తొలి ప్రెస్ కమిషన్ ఏర్పాటు అయింది. ఆనాడు ఉన్న మీడియా పరిస్థితిని అధ్యయనం చేసి ప్రతిపాదించిన సిఫారసుల కారణంగానే భారత మీడియా క్రమ పద్ధతిలో ముందుకు సాగటం సాధ్యమైంది. నేడు ఉన్న పరిస్థితులను, మీడియా వ్యవహార సరళిని అధ్యయనం చేసి అందుకు తగిన సిఫారసులు ప్రతిపాదించాలి. స్వయంగా ముఖ్యమంత్రి ఈ విషయంలో చొరవ చేయడం వల్ల తెలంగాణలో మీడియా కమిషన్ ఏర్పాటు చేస్తే దేశంలోనే అది పెద్ద సంచలనం అవుతుంది. మీడియాలో సంస్కరణలకు బాటలు వేసినట్టు అవుతుంది. ముఖ్యమంత్రి చట్టసభలో చేసిన ప్రసంగం వృధాగా పోకుండా సరైన కార్యాచరణ దిశగా సాగుతుందని ఆశిస్తున్నాం.

**నేషనల్ అలయన్స్ ఆఫ్ జర్నలిస్ట్ ( ఎన్ ఏ జె)**

| | |
|---|---|
| **ఎస్.కె పాండే** | **ఎన్ కొండయ్య** |
| **అధ్యక్షులు** | **సెక్రటరీ జనరల్** |

**ఢిల్లీ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ ( డి యు జె)**

| | |
|---|---|
| **సుజాత మధోక్** | **జిగేష్** |
| **అధ్యక్షులు** | **ప్రధాన కార్యదర్శి** |

**ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ( ఏపిడబ్ల్యూజేఎఫ్)**

| | |
|---|---|
| **ఎస్ వెంకట్రావు** | **జి ఆంజనేయులు** |
| **అధ్యక్షులు** | **ప్రధాన కార్యదర్శి** |

**ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్ (ఏపీ బీజేఏ)**

| | |
|---|---|
| **వి శ్రీనివాసరావు** | **కే మునిరాజు** |

**కన్వీనర్లు**

**నేషనల్ అలయన్స్ ఆఫ్ జర్నలిస్ట్ ఎన్ఏజే తెలంగాణ శాఖ**

**ఎం ఏ రవూఫ్ కన్వీనర్)**





# తుపాకి తూటాలకు బలయిన జర్నలిస్టు రాఘవేంద్ర

**భారతదేశంలో దుండగుల దాడిలో మరో జర్నలిస్టు అసువులు బాసాడు. నెలరోజుల తేడాలోనే దేశంలోని జర్నలిస్టు కుటుంబం ఎదుర్కొన్న మరో ఘోరం ఇది. చత్తీస్‌గడ్‌లో ముఖేష్ హత్యోదంతం మరచిపోకముందే జరిగిన మరో సంఘటన. పట్టపగలు నడిరోడ్డుపై ద్విచక్రవాహనంపై వెళుతున్న జర్నలిస్టును దుండగులు కాల్చి చంపారు. మొదట ఇది రోడ్డు ప్రమాదంగా భావించినప్పటికీ ఆయన శరీరంపై ఉన్న తుపాకీ తూటాల గాయాలను చూసిన పోలీసులు హత్య కేసుగా నమోదు చేశారు. ఈ సంఘటనపై దేశవ్యాప్తంగా జర్నలిస్టుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. దేశంలోని జర్నలిస్టు సంఘాలకు తోడుగా అంతర్జాతీయ జర్నలిస్టు సంఘం కూడా తీవ్రంగా స్పందించింది.**

ఉత్తరప్రదేశ్‌లోని సీతాపూర్‌లోని లక్నో–ఢిల్లీ జాతీయ రహదారిపై స్థానిక జర్నలిస్ట్, సమాచార హక్కు కార్యకర్తను కాల్చి చంపారు. బాధితుడు రాఘవేంద్ర బాజ్‌పాయ్ ఉత్తరప్రదేశ్‌లోని ఒక హిందీ దినపత్రికకు స్థానిక విలేకరిగా పనిచేస్తున్నారు. ఈ సంఘటనకు బాధ్యులైన దుండగులు మొదట అతని బైక్‌ను ఢీకొట్టి, ఆపై మూడుసార్లు కాల్చి చంపారు. మొదట దీనిని ప్రమాదంగా భావించారు, కానీ జిల్లా ఆసుపత్రి వైద్యులు అతని శరీరంపై మూడు బుల్లెట్ గాయాలను కనుగొన్న తర్వాత దానిని హత్య కేసుగా మార్చారు.

పోలీసులు తెలిపిన ప్రకారం, దాడి చేసిన వారు రాఘవేంద్ర బాజ్‌పాయ్ (35) తన మోటార్‌సైకిల్‌పై ప్రయాణిస్తున్నప్పుడు అతనిపై కాల్పులు జరిపారు. “మూడు బుల్లెట్లు అతని

భుజం, ఛాతీలోకి దూసుకెళ్లాయి. ఆ తర్వాత దుండగులు తమ మోటార్‌సైకిల్‌పై అక్కడి నుండి పారిపోయారు" అని అదనపు పోలీసు సూపరింటెండెంట్ సీతాపూర్, ప్రవీణ్ రంజన్ సింగ్ తెలియజేశారు.

ఇటీవలి రోజుల్లో అతనికి బెదిరింపు ఫోన్ కాల్స్ వచ్చాయని బాజ్‌పాయ్ కుటుంబం మీడియాకు తెలిపింది. "సాక్ష్యాల సేకరణ ప్రారంభమైంది నేరస్థులను పట్టుకోవడానికి జిల్లా సరిహద్దులను సీల్ చేశారు. కాల్ వివరాలు ఇతర చట్టపరమైన చర్యలు జరుగుతున్నాయి'' అని సింగ్ వివరించారు.

జెనీవాకు చెందిన ప్రెస్ ఎంబ్లెమ్ క్యాంపెయిన్ ప్రపంచ మీడియా భద్రత, హక్కుల సంస్థ, ఈ హత్యపై ఆందోళన వ్యక్తం చేసింది మరణించిన కుటుంబానికి న్యాయం చేయడానికి న్యాయమైన దర్యాప్తును డిమాండ్ చేసింది. ఈ సంఘటనపై సంపూర్ణ దర్యాప్తు జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని నేషనల్ అలయెన్స్ ఆఫ్ జర్నలిస్టు (ఎన్.ఎ.జె) అధ్యక్షులు ఎస్.కె.పాండే, సెక్రటరీ జనరల్ ఎన్.కొండయ్యలు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరారు.

"ఒక లేఖకుడు తన మీడియా పనులకు భారీగా మూల్యం చెల్లించాల్సి వస్తుందని తెలుసుకోవడం హృదయవిదారకంగా ఉంది. రాఘవేంద్ర వాజ్‌పేయి జనవరి 1, 2025 నుండి ప్రపంచవ్యాప్తంగా 26వ బాధిత జర్నలిస్ట్ అయ్యాడు. నేరస్థులను అరెస్టు చేసి చట్టం ప్రకారం శిక్షించడానికి మేము ఉన్నత స్థాయి దర్యాప్తును డిమాండ్ చేస్తున్నాము'' అని అధ్యక్షుడు బ్లేజ్ లెంపెన్ అన్నారు, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కేసును పరిష్కరించడానికి మరణించిన కుటుంబానికి తగిన పరిహారం చెల్లించడానికి వ్యక్తిగత ఆసక్తిని చూపాలని అన్నారు.

జనవరి మొదటి వారంలోనే భారతదేశం మరో యువ లేఖకుడిని కోల్పోయిందని భారత ప్రతినిధి నవా ఠాకురియా వెల్లడించారు. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ ప్రాంతానికి చెందిన ధైర్యవంతుడైన జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకర్ (30) చనిపోయాడు అతని మృతదేహాన్ని కూడా చత్తన్‌పారా ప్రాంతంలోని ఒక ప్రభావవంతమైన కాంట్రాక్టర్‌కు చెందిన కొత్తగా నిర్మించిన సెప్టిక్ ట్యాంక్ నుండి స్వాధీనం చేసుకున్నారు.

బస్తర్ జంక్షన్ అనే యూట్యూబ్ ఛానెల్‌ను నడిపే తన ప్రాంతంలోని వివిధ ప్రభుత్వ ప్రాజెక్టులలో నిధుల దుర్వినియోగాన్ని బహిర్గతం చేసిన ముఖేష్‌కు సంబంధించిన హత్య కేసును వెలికితీసేందుకు పోలీసులు అనేక మంది నిందితులను అరెస్టు చేశారు.

ఇంతలో, ప్రభుత్వంపై విమర్శలు నిర్బంధానికి కారణం కాదని పేర్కొంటూ హైకోర్టు ఇచ్చిన ఆదేశాల తర్వాత కాశ్మీరీ జర్నలిస్ట్ మాజిద్ హైదరీ ఇటీవల విడుదలయ్యారని పిఇసి ఉపశమనం వ్యక్తం చేసింది. ప్రజా భద్రతా చట్టం కింద అరెస్టు చేయబడిన హైదరీని 525 రోజులకు పైగా నిర్బంధం తర్వాత జమ్మూ కాశ్మీర్ హైకోర్టు విడుదల చేసింది.

స్థానిక వార్తాపత్రిక గ్రేటర్ కాశ్మీర్‌తో పాక్షికంగా సంబంధం ఉన్న స్వతంత్ర జర్నలిస్ట్ రాజకీయ విశ్లేషకుడు ఇప్పటికే శ్రీనగర్‌లో ఇంటికి చేరుకున్నారు. దోపిడీ పరువు నష్టం ఆరోపణలపై ఆయనను సెప్టెంబర్ 2023లో అరెస్టు చేశారు.

# మీడియా పట్ల వివక్ష తగదు

చట్టసభలకు ఎన్నికైన అధికార, విపక్ష సభ్యులు తమ నియోజకవర్గ సమస్యలను ప్రస్తావించేందుకు, రాష్ట్ర పురోభివృద్ధికి చేపట్టాల్సిన కార్యక్రమాల రూపకల్పనకు వేదిక. వారు చేసే ప్రస్తావనలు ప్రజలకు చేరవేసే బాధ్యత మీడియా చూస్తుంది. మీడియా చట్టసభల్లో జరిగే కార్యక్రమాలను యధాతథంగా ఇవ్వాలి. వక్రీకరణలు, తప్పుడు సమాచారం ఇవ్వడం నేరం. చట్టసభవో చేసే నిర్ణయాలు ఎంతమేరకు ప్రజా ప్రయోజనం కలిగిస్తాయనే అంశంపై సమీక్ష చేసేందుకు అవకాశం ఉంటుంది. కానీ మీడియాలోని కొన్ని సంస్థలను చట్టసభల కార్యకలాపాలను రిపోర్ట్ చేసేందుకు వీల్లేకుండా నిషేధం విధించడం ఎంతమాత్రం సమంజసం కాదు. అధికారపక్షంతో సహా సభలో కొలువుతీరిన అన్ని పార్టీలు యోచించాలి. చట్టసభలు మీడియా సంస్థల పట్ల వివక్షతో వ్యవహరించవద్దని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్, ఆంధ్రప్రదేశ్ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్టు అసోసియేషన్లు విజ్ఞప్తి చేశాయి. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా మీడియా కవరేజ్‌కి కొన్ని మీడియా సంస్థలకు పాసులు నిరాకరించడం పట్ల ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్.వెంకట్రావు,జి.ఆంజనేయులు ఆంధ్రప్రదేశ్ అసోసియేషన్ కన్వీనర్లు వీసం.శ్రీనివాసరావు కే.మునిరాజు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. చట్టసభల్లో జరిగే కార్యకలాపాలను తమ మీడియా సంస్థల ద్వారా ప్రజలకు చేరవేయాల్సిన విధి నిర్వహించే విషయంలో అసెంబ్లీ అధికారులు అనుసరిస్తున్న వైఖరి సరైనది కాదని తప్పు పట్టాయి. టీవీ9,ఎన్టీవీ,10 టివి,సాక్షి మీడియా సంస్థలకు మీడియా పాసులు నిరాకరించినట్లు తెలిసింది.ఈ విషయమై స్పీకర్ జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరించి మీడియా సంస్థలన్నిటికీ తగిన రీతిలో మీడియా పాసులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశాయి.

# మే నెలాఖరు వరకు అక్రిడిటేషన్ల పొడిగింపు

ఆంధ్రప్రదేశ్‌లో జర్నలిస్టుల అక్రిడిటేషన్లను మే నెలాఖరు వరకు పొడిగిస్తున్నట్టు సమాచార శాఖ డైరెక్టర్ హిమాన్షు శుక్లా తెలియజేశారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. 2024 డిసెంబరు 31 నాటికి అక్రిడిటేషన్ల గడువు ముగిసిపోయింది. కొత్త అక్రిడిటేషన్లను జారీ చేయాల్సి ఉంది. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం అక్రిడిటేషన్ నియమనిబంధనలను సరళతరం చేసేందుకు వీలుగా కొత్త జీవో తీసుకువస్తామని చెప్పింది. ఈ మేరకు సచివాలయంలో నవంబరు చివరివారంలో సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి నేతృత్వంలో ఒక సమావేశం నిర్వహించారు. ఆ సమావేశానికి వివిధ జర్నలిస్టు సంఘాలు, ఎడిషన్ ఇన్‌చార్జ్‌లు, బ్యూరో చీఫ్‌లను ఆహ్వానించారు. అర్హులైన జర్నలిస్టులక నష్టం కలగకుండా అక్రిడిటేషన్లు జారీ చేస్తామని ఆ సమావేశంలో స్పష్టం చేశారు. జర్నలిస్టు సంఘాలకు కమిటీలలో ప్రాతినిధ్యం కల్పిస్తామని కూడా తెలియజేశారు. జర్నలిస్టుల కోసం ప్రభుత్వం నియమించే అన్ని కమిటీలను వీలయినంత త్వరగా నియమిస్తామని కూడా చెప్పారు. అనంతరం జీవో తీసుకువచ్చేందుకు వీలుగా అక్రిడిటేషన్లను 2025 ఫిబ్రవరి నెలాఖరు వరకు కొనసాగిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. కానీ జీవో వెలువడడంలో జాప్యం జరిగింది. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కూడా అడ్డం వచ్చింది. దాంతో అక్రిడిటేషన్ల గడువును మరో మూడు నెలలు అంటే మే నెలాఖరు వరకు పొడిగినస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అక్రిడిటేషన్ల పొడిగింపుతో జర్నలిస్టుల్లో అసంతృప్తి చెలరేగుతున్నదని ఫెడరేషన్ ప్రతినిధివర్గం సమాచార శాఖ డైరెక్టర్ హిమాన్షు శుక్లాను సచివాలయంలో కలిసి తెలియజేసింది. ఆయన జీవో వీలయినంత త్వరగా వస్తుందని ఫెడరేషన్ ప్రతినిధి వర్గానికి తెలియజేశారు.




ఇటీవల ఢిల్లీలో పోలీసులు కింద పడిపోయిన ఒక విద్యార్థి మీద లాఠీల వర్షం కురిపిస్తుండగా హిందుస్తాన్ టైమ్స్ విలేఖరి అనుశ్రీ ఆ దృశ్యాన్ని తన కెమెరాలో బంధించబోయింది. అది చూసిన పోలీసు అధికారి, "ఆమె కెమెరా పగులగొట్టండి" అని అరిచాడు. పోలీసు జవాన్లు ఆమె మీద పడి కెమెరా లాక్కున్నారు.

అదే సమయంలో అక్కడే ఉన్న మరొక మహిళా జర్నలిస్టు ఛాతీ మీద చెయ్యి వేసి ఒక పోలీసు అధికారి ఆమెను వెనక్కి తోశాడు. ఆ తర్వాత ఆ మహిళా జర్నలిస్టును విద్యార్థి అనుకుని తోశామని వివరణ ఇచ్చారు. అయితే పోలీసులకు విద్యార్థినుల ఛాతీ మీద చెయ్యి వేసే అధికారం ఉందన్నమాట! అది లైంగిక వేధింపు కాదన్నమాట!

అప్పుడే ఫస్ట్ పోస్ట్ విలేఖరి ప్రవీణ్ సింగ్ చేతికి తీవ్రమైన గాయం అయింది. మరెందరో జర్నలిస్టులకు దెబ్బలు తగిలాయి.

జర్నలిస్టులపై జరిగిన ఈ దాడికి నిరసనగా ఇవాళ ఢిల్లీలోని ఫొటో జర్నలిస్టులు పోలీసు ప్రధాన కార్యాలయం ముందు తమ కెమెరాల చేత ఇలా నిరసన ప్రదర్శన చేయించారు.

చిత్రాలు అక్షరాల కన్నా ఎక్కువ వ్యక్తం చేస్తాయి అంటారు. ఇది అటువంటి అపురూప చిత్రం!!!



# వాస్తవాలు రాసే జర్నలిస్టుకు రక్షణ అవసరం

## కర్నూలులో జర్నలిస్టుల ధర్నా

నేటి సమాజంలో వాస్తవాలు రాస్తున్న జర్నలిస్టులకు రక్షణ లేకుండా పోయిందని రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల రక్షణ చట్టాన్ని తక్షణమే అమలు చేయాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో కర్నూలు కలెక్టరేట్ ఎదుట ఉన్న గాంధీ విగ్రహం ముందు నగర అధ్యక్షుడు శివశంకర్ అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి. గోరంట్లప్ప, కెబి. శ్రీనివాసులు జిల్లా కన్వీనర్ కె నాగేంద్ర, ఎలక్ట్రానిక్ మీడియా సీనియర్ జర్నలిస్టులు ధరణి కిషోర్, హుస్సేన్, ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు డి.హుస్సేన్, సుబ్రహ్మణ్యం, సీనియర్ జర్నలిస్టులు సత్యనారాయణ గుప్తా, రవి ప్రకాష్, సాక్షి బ్యూరో రవి వర్మ, కరస్పాండెంట్ లోకేష్ లు మాట్లాడుతూ వాస్తవాలు రాసిన జర్నలిస్టులపై దాడులు చేయడం ఆయా కార్యాలయాలపై దాడులకు పాల్పడటం జర్నలిస్టులను భయాందోళనకు గురిచేయడం సరైంది కాదన్నారు. ఇంకొకటి.ప్రజాస్వామ్య పద్దతిలో పోరాటం చేయడం మానేసి అధికార పార్టీలో ఉండే ఎమ్మెల్యే అఖిల ప్రియ తమ అనుచరులతో సాక్షి కార్యాలయం పైకి దాడికి దిగి భయభ్రాంతులకు గురిచేయడం సరైన పద్ధతి కాదని తెలిపారు. పాలకవర్గాలు జర్నలిస్టులకు రక్షణ కల్పించడం మానేసి దాడులకు దిగడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం 9 నెలల కాలంలో రోజు రోజుకు జర్నలిస్టులపై దాడులు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకు, జర్నలిస్టులకు అండగా రక్షణగా ఉండాలని అధికార పార్టీ ఎమ్మెల్యేలు పద్దతితో ఉండాలని పలుమార్లు హెచ్చరిస్తున్న ఎమ్మెల్యేలలో చలనం రావడం లేదని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి జర్నలిస్ట్ లకు రక్షణ చట్టాన్ని అమలు చేయాలని తక్షణమే ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం జర్నలిస్టులను రైలు పట్టాలపై పడుకోపెడతానని బెదిరించారు. నేడు ఆళ్లగడ్డ ఎమ్మెల్యే అఖిల ప్రియ ఇలా అధికార పార్టీ వారు బరితెగించడం రాష్ట్ర ప్రభుత్వానికి కలంకంగా మారడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా జర్నలిస్టులకు రక్షణగా రాష్ట్ర ప్రభుత్వం ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ నగర కార్యదర్శి ఎర్రమల, ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు నర్సిరెడ్డి, మద్దిలేటి, ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వడ్డే శ్రీనివాసులు, జర్నలిస్ట్ లు జమ్మన్న,శ్రీనివాసులు,ప్రతాప్,పరమేష్,ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు చంద్ర శేఖర్,శేఖర్,అనిల్,నగేష్,మరియు డెస్క్ జర్నలిస్ట్ లు,తదితరులు పాల్గొన్నారు.



# క్లారా జెట్కిన్ తెగువ...!
# రోసా లగ్జెంబర్గ్ ప్రాణ త్యాగం...!!

క్లారా జెట్కిన్ తెగువ, రోసా లగ్జెంబర్గ్ ప్రాణత్యాగం కలగలిసిన ఫలితమే నేడు మనం జరిపే ప్రపంచ శ్రామిక మహిళా దినోత్సవం

మహిళల శ్రమ విలువ లెక్కగట్టబడాలని,ఆత్మ గౌరవంతో వారు జీవించాలని,ఆ స్ఫూర్తితో మార్చి 8న-అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం జరపాలని 1910లో కోపెన్ హెగన్ సదస్సులో ప్రతిపాదించి ఆమోదింపజేసింది. జర్మనీ కమ్యునిస్టు నాయకురాలు-కా.క్లారా.ఈ కృషి చేస్తూ ఫాసిస్టు చేతుల్లో హత్యకు గురైంది రోసా లగ్జెంబర్గ్.

(హక్కుల కోసం ఆత్మ బలిదానం చేసిన వీర మాతలకు సెల్యూట్. అమ్మలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు)



# జర్నలిస్టుల సమస్యలపై రాజీలేని పోరాటం

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాజీలేని పోరాటం చేస్తుందని ప్రధాన కార్యదర్శి జి ఆంజనేయులు అన్నారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అనకాపల్లి జిల్లా సర్వసభ్య సమావేశం మార్చి 24వ తేదీన తాటికొండ నూకయ్య శెట్టి మెమోరియల్ హాల్లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆంజనేయులు హాజరయ్యారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులకు ఆరోగ్య భద్రత, ఉద్యోగ భద్రత అత్యంత కీలకమైంది అన్నారు. ప్రభుత్వాలు జర్నలిస్టుల సంక్షేమం పట్ల ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. జర్నలిస్టులకు వైద్య భీమా సదుపాయం విషయంలో ప్రభుత్వాలు అలసత్వం చూపడం తగదన్నారు. అలాగే జర్నలిస్టులకు చిరకాల కలగా ఉన్న సొంతింటిని ఈ ప్రభుత్వమైనా సాకారం చేసే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ఫెడరేషన్ చేపట్టిన ఆందోళనల ఫలితంగా గత ప్రభుత్వం జీవో ఇచ్చిందన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు /ఇళ్ల కోసం ప్రత్యేక కార్యచరణతో ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొస్తామని చెప్పారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకులు కొండబాబు మాట్లాడుతూ



**బి.వెంకటేష్, అధ్యక్షులు**
**ఎ.పి.డబ్ల్యు.జె.ఎఫ్**



**ఎ.ఖాదర్, కార్యదర్శి**
**ఎ.పి.డబ్ల్యు.జె.ఎఫ్**



**ఎస్.కె.చాంద్‌పాషా, అధ్యక్షులు**
**ఎ.పి.బి..జె.ఎ**



**పి.మల్లేశ్వరరావు, కార్యదర్శి**
**ఎ.పి.బి.జె.ఎ**



**అనకాపల్లిలో జరిగిన ఫెడరేషన్, బి.జె.ఎ జిల్లా మహాసభలకు హాజరైన జర్నలిస్టులు**



జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా ఫెడరేషన్ పనిచేస్తుందన్నారు. ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను త్వరలోనే కూటమి పెద్దల దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఇప్పటికే పలుమార్లు ప్రభుత్వ పెద్దలకు విజ్ఞాపనల రూపంలో అందజేశామని తెలియజేశారు. త్వరలోనే ఫెడరేషన్ రాష్ట్ర నాయకత్వం ఆధ్వర్యంలో ప్రభుత్వ పెద్దలను కలుస్తామని చెప్పారు. ఫెడరేషన్ విశాఖ జిల్లా అధ్యక్షులు పి నారాయణ మాట్లాడుతూ జర్నలిస్టులకు అండగా నిలిచే సంఘం ఏపీడబ్ల్యూజేఎఫ్ మాత్రమేనని చెప్పారు. విశాఖ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి, మన్యం పార్వతీపురం జిల్లా కన్వీనర్ ధవలేశ్వరం రవికుమార్ మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలపై నిజాయితీగా పోరాడుతున్న సంఘం ఫెడరేషన్ మాత్రమేనని అన్నారు. వర్కింగ్ జర్నలిస్టు సంక్షేమం కోసం రెండు దశాబ్దాలుగా కృషి చేస్తుందన్నారు. ఇటీవల కాలంలో జర్నలిస్టులపై జరిగిన దాడుల ఘటనలో బాధితులకు అండగా ఫెడరేషన్ ఉద్యమించిన తీరు ఇందుకు తార్కానమన్నారు. అనకాపల్లి జిల్లా కార్యదర్శి ఈశ్వరరావు అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బి వెంకటేష్, విశాఖ జిల్లా కార్యదర్శి జి శ్రీనివాసరావు, డిప్యూటీ సెక్రటరీ ఏ సాంబశివరావు, ఉపాధ్యక్షులు ఆనంద్, సంయుక్త కార్యదర్శి జి రాంబాబు, బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్ విశాఖ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఈశ్వరరావు, మదన్ స్మాల్ పేపర్స్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీనివాస్, అనకాపల్లి జిల్లాకు చెందిన ఫెడరేషన్ సభ్యులు జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అనకాపల్లి జిల్లా ఫెడరేషన్, బీజేపి జిల్లా నూతన కమిటీ ఎన్నిక జరిగింది.

ఫెడరేషన్ జిల్లా నూతన కార్యవర్గం

అధ్యక్షులు : భీమరశెట్టి వెంకటేష్ (అనకాపల్లి) కార్యదర్శి : ఖాదర్‌హో ( నర్సీపట్నం) ఉపాధ్యక్షులు : ఎల్. కృష్ణ (పెందుర్తి), ఆర్ చిన రామమూర్తి (నర్సీపట్నం), సహాయ కార్యదర్శులుగా: ఎం అజయ్ (అనకాపల్లి) వై. ధర్మారావు ( మాడుగుల) డి. అప్పారావు (పాయకరావుపేట)

: వి. జగదీశ్ (చోడవరం) ఆర్గనైజింగ్ కార్యదర్శి : కె. గణేష్ (అనకాపల్లి) కోశాధికారి : టి. రమేష్ (అనకాపల్లి) కార్యవర్గ సభ్యులుగా :వై. నాగు (అనకావల్లి) ఎన్. త్రిమూర్తులు (నర్సీపట్నం) కె. జాన్ (మాడుగుల) శ్రీనివాస్ (ఎలమంచిలి) మధు (అనకాపల్లి) పి. పూర్ణచంద్రరావు (అనకాపల్లి) ఎన్నికయ్యారు.


ఎపిబిజెఎ జిల్లా నూతన కార్యవర్గం

అధ్యక్షుడు ఎస్. కె. చాంద్ బాషా (అనకాపల్లి) కార్యదర్శి : మల్లేశ్వరరావు (నర్సీపట్నం) ఉపాధ్యక్షులు : ఎంవీ రమణ (నర్సీపట్నం)

సహాయ కార్యదర్శి : పి. రామారావు (అనకాపల్లి) కోశాధికారి : కె. శేఖర్ (అనకాపల్లి) కార్యవర్గ సభ్యులుగా షన్ముక్, ఎడ్ల రామకృష్ణ,

జామి అప్పలరాజు, మూర్తి ఎన్నికయ్యారు.

## వెలుగు విలేకరి సత్యం మృతి



నిజామాబాద్ జిల్లా భిక్కనూరు వెలుగు దినపత్రిక విలేకరిగా పనిచేస్తున్న సత్యం ఆకస్మికంగా గుండెపోటుతో మరణించారు. చిన్న వయసులోనే సత్యం మృతి చెందడం పట్ల బిక్కనూరులోని విలేకరులు ఆయన కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలియజేశారు. ఆయన మృతి పట్ల నేషనల్ అలయెన్స్ ఆఫ్ జర్నలిస్టు తెలంగాణ కన్వీనర్ ఎం.ఎ,రవూఫ్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు.

# సత్యశోధనలో జర్నలిజం

సత్యాన్ని ప్రకటించడమే జర్నలిజమని, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ లో పని చేస్తున్న ప్రతి ఒక్క జర్నలిస్ట్ సత్యం కోసం పని చేయాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీ ఆంజనేయులు హితవు పలికారు. ఫిబ్రవరి 25న గోపాలపురం నియోజకవర్గ జర్నలిస్ట్ కార్యవర్గ సమావేశం ఏపీడబ్ల్యూజేఎఫ్ కమిటీ ఆధ్వర్యంలో నల్లజర్ల మండలం అచ్చన్నపాలెం గ్రామంలో గల మురళీకృష్ణ కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆంజనేయులు మాట్లాడుతూ సమాజంలో పనిచేస్తున్న ప్రతి పాత్రికేయుడు సమాజ శ్రేయస్సు కోసం పని చేయాలని సత్యస్థాపనే ధ్యేయంగా ముందుకు సాగాలని ఆయన కోరారు. యూనియన్ లో చేరిన ప్రతి ఒక్క విలేఖరికి ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు నిత్యం అండగా ఉంటారని ఆయన తెలిపారు. పాత్రికేయుల సంక్షేమం కోసమే ప్రతి నియోజకవర్గంలో నూతన కమిటీలు ఏర్పాటు చేస్తూ నూతన ఉత్తేజం ప్రతి ఒక్కరిలో నింపుతున్నామన్నారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్రంలోనే బలమైన యూనియన్ గా ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి కే శంకర్రావు మాట్లాడుతూ పాత్రికేయులు అందరూ పాత్రికేయుల హక్కుల కోసం సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఎవరైనా పాత్రికేయులపై దాడులు చేస్తే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. పాత్రికేయ వృత్తి అంటేనే స్వచ్ఛమైనదని, అటువంటి వృత్తికి బురద అంటించుకోకూడదని తెలిపారు. నీతివంతమైన రాతలు రాస్తూ సమాజానికి పట్టిన బురద కడిగేయాలన్నారు. అప్పుడే పాత్రికేయునికి గౌరవం గుర్తింపు కలుగుతుందన్నారు. రాష్ట్రంలో ఏపీడబ్ల్యుఎఫ్కు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. నూతన అధ్యక్షులుగా ఎన్నుకోబడిన కండెల్లి శేఖర్ ని, సహచర కార్యవర్గాన్ని అభినందించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కండెల్లి శేఖర్ మాట్లాడుతూ జర్నలిస్టుగా పనిచేస్తున్న ప్రతి ఒక్కరు ధైర్యంగా పనిచేయాలని, అవినీతిని రూపుమాపేందుకు సమిష్టి కృషిగా ముందుకు సాగాలని ఆయన కోరారు. అవినీతి పై యుద్ధం చేసేటప్పుడు పాత్రికేయులపై దాడులు జరగడం సహజమని వాటిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. పాత్రికేయుల సంక్షేమానికి, రక్షణకు తన వంతు ఎప్పుడు కృషి చేస్తానని అధ్యక్షులు శేఖర్ ధీమా వ్యక్తం చేశారు. సందర్భంగా ప్రధాన కార్యదర్శి కాకర్లమూడి రాజేశ్వరరావు మాట్లాడుతూ విలేకరులందరూ సమాజ శ్రేయస్సు కై ఐక్యతతో ముందుకు సాగాలని కోరారు. రానున్న రోజులలో యూనియన్ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు కొడవటి బుజ్జి బాబు మాట్లాడుతూ గోపాలపురం నియోజకవర్గం లో ఏపీడబ్ల్యుఎఫ్ కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రథమ కమిటీ ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ ఆంజనేయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో యూనియన్ లో సభ్యులను మరింత చేర్చి ఏపీడబ్ల్యుఎఫ్ ఔనత్యాన్ని చాటి చెప్తాను అన్నారు.

నూతన కమిటీ ఏర్పాటు

గోపాలపురం నియోజకవర్గం ఏపీడబ్ల్యూజేఎఫ్ నూతన కమిటీ ఏర్పాటు చేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి ఆంజనేయులు నూతన కమిటీ వారిచే ప్రమాణ స్వీకారం చేయించారు. గోపాలపురం నియోజకవర్గ అధ్యక్షులుగా కండెల్లి శేఖర్, గౌరవ అధ్యక్షులుగా సజ్జ రమేష్ బాబు, ఉపాధ్యక్షులుగా కొడవటి బుజ్జిబాబు , కార్యదర్శిగా కాకర్లమూడి రాజేశ్వరరావు, ట్రెజరర్ గా షేక్ హుస్సేన్, సహాయ కార్యదర్శిగా చెట్టె ప్రసాద్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం రాష్ట్ర నాయకులకు దుస్సాలువ పూలమాలలతో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూనియన్ నాయకులు కే బాలసౌరి, రాష్ట్ర నాయకులు కొండబాబు, బీసీఎన్ టీవీ అధినేత షకిర్ బాబ్జి, ఏలూరు జిల్లా అధ్యక్షులు జబీర్, కార్యదర్శి తోట వెంకట్, ఉపాధ్యక్షులు సోమశేఖర్, ఎస్ ఆర్ టి వి అధినేత సత్తిరాజు, నియోజకవర్గ పాత్రికేయులు సిర్రారాజు, కలపాల శ్రీనివాస్, కొత్తూరి రామారావు, మర్రి రమేష్, మార్లపూడి ప్రభావతి, టి గంగరాజు, తోట రాము, తదితరులు పాల్గొన్నారు



# మీడియా నియంత్రణకు మీడియా కౌన్సిలా!?

**దేశంలోని వివిధ రకాల మీడియాలను ఒకే ఛత్రం కిందకు తీసుకురావాలని నేషనల్ అలయెన్స్ ఆఫ్ జర్నలిస్టు (ఎన్.ఎ.జె) చాలాకాలంగా కోరుతోంది. పార్లమెంటరీ సబ్ కమిటీ మీడియా కౌన్సిల్ ఏర్పాటు ప్రతిపాదన పలు అనుమానాలను రేకెత్తిస్తోంది. స్వీయనియంత్రణకు అనువైన రీతిలో ఒకే ఛత్రం కిందకు ప్రింట్, బ్రాడ్‌కాస్ట్, డిజిటల్ మీడియాలను తీసుకువస్తే మరింత మెరుగ్గా పనిచేసేందుకు వీలుంటుందని జర్నలిస్టు సంఘాలు భావించాయి. ఆయా విభాగాల్లో పనిచేసేవారు మెరుగైన జీవనం సాగించేందుకు, వారి సంక్షేమానికి, హక్కుల పరిరక్షణకు అవసరమైన సకల చర్యలు తీసుకునేందుకు ప్రాతిపదిక ఏర్పడుతుంది. దేశంలో మీడియా ప్రస్తుతమున్న పరిస్థితుల్లో మీడియా కౌన్సిల్ ఏర్పాటుచేయాలనే ప్రతిపాదన అనుమానాలకు కారణమవుతోంది. భాగస్వామ్య పక్షాల ఆలోచనలు, అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకోకుండా ఇలాంటి ఏర్పాటుకు సిద్ధం కావడం మీడియాను నియంత్రించేందుకు, తమ చెప్పుచేతల్లో పెట్టుకునేందుకు చేస్తున్న ప్రయత్నంలా కనిపిస్తోంది.**

వివిధ రకాల మీడియాను ఒకే గొడుగు కిందకు తీసుకురావడానికి మీడియా కౌన్సిల్‌ను సృష్టించాలని కమ్యూనికేషన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఇటీవల చేసిన సిఫార్సును జాగ్రత్తగా చూడాల్సిన అవసరం ఉందని మీడియా యూనియన్లు హెచ్చరిస్తున్నాయి. మీడియాను పోలీసులుగా ఉంచడానికి, సెన్సార్ చేయడానికి ప్రభుత్వానికి ఉన్న అధిక అధికారాల దృష్ట్యా, ఈ అంశంపై చర్చ, ఏకాభిప్రాయం అవసరమని బృహన్ ముంబై యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్, ఢిల్లీ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్, నేషనల్ అలయన్స్ ఆఫ్ జర్నలిస్ట్స్, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ కోరుతున్నాయి.

వార్తా నివేదికల ప్రకారం, సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ (ఐబి) ఒక మీడియా కౌన్సిల్‌ను ఏర్పాటు చేయాలని, ఇది ప్రింట్, ప్రసారం, డిజిటల్ మీడియాను ఒకే గొడుగు కింద నియంత్రించే చట్టాలను సమన్వయం చేసి అమలు చేయాలని కమ్యూనికేషన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సిఫార్సు చేసింది.

భారతదేశంలోని జర్నలిస్టుల సంఘాలు చాలా కాలంగా మీడియా కౌన్సిల్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, పార్లమెంట్ చట్టం ద్వారా ఏర్పాటయిన స్వతంత్ర, స్వీయ-నియంత్రణ చట్టబద్ధమైన సంస్థ, ఇది చాలావరకు దంతాలు లేనిది అసమర్థమైనది. అయితే, పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ మీడియా కౌన్సిల్‌ను ఏర్పాటు చేయాలనే సిఫార్సు వెనుక ఉద్దేశ్యం స్వీయ-నియంత్రణ కాదు, ప్రభుత్వం ద్వారా నియంత్రణ.

అన్ని రకాల మీడియాను నియంత్రించడానికి ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడంపై జర్నలిస్టుల సంఘాలు, మీడియా సంస్థలతో ఎటువంటి సంప్రదింపులు జరగలేదు. అటువంటి ఏదైనా కౌన్సిల్‌లో మీడియా, మీడియా సంఘాలు స్వతంత్ర ప్రజా వ్యక్తుల ప్రతినిధులు ఉండాలి.

అదనంగా, మీడియాను మరింత నియంత్రించడానికి ప్రభుత్వం వివిధ అణచివేత చట్టాలు, నిబంధనలను విడుదల చేసింది. ఉదాహరణకు, డిజిటల్ మీడియాను ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఇంటర్మీడియరీ మార్గదర్శకాలు, డిజిటల్ మీడియా ఎథిక్స్ కోడ్) నియమాలు, 2021 ద్వారా నియంత్రిస్తారు. ఈ నియమాలను సవరించడానికి, 'వాస్తవాలను తనిఖీ చేసే యూనిట్' వంటి నిబంధనలను ప్రవేశపెట్టడానికి కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రయత్నాన్ని సెప్టెంబర్ 2024లో బాంబే హైకోర్టు రాజ్యాంగ విరుద్ధమని కొట్టివేసింది. 2023 డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ యాక్ట్ దర్యాప్తు నివేదికలను తీవ్రంగా తగ్గించింది. న్యూస్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు, చిన్న, స్వతంత్ర వార్తా ప్రసారకులు, అలాగే ఓవర్-ది-టాప్ (ఒటిటి) ప్లాట్‌ఫామ్‌లతో సహా డిజిటల్ న్యూస్ మీడియాను నియంత్రించే బ్రాడ్‌కాస్టింగ్ సర్వీసెస్ (రెగ్యులేషన్) బిల్లు దాని నిబంధనలపై విస్తృతమైన విమర్శల కారణంగా నిలిపివేయబడింది. భారత ప్రభుత్వం సెన్సార్‌షిప్ అన్ని సమయాలలో అత్యధికంగా ఉన్నప్పుడు మీడియా కౌన్సిల్ సిఫార్సు వచ్చింది. వివిధ ప్రపంచ

సూచికలు పత్రికా స్వేచ్ఛను పేలవంగా ర్యాంక్ చేశాయి. జర్నలిస్టులపై హత్యలు, దాడులకు శిక్ష విధించబడటం నిరంతరాయంగా ఉంది, అయితే జర్నలిస్టులు వారి దర్యాప్తు నివేదికల కోసం జైలు శిక్ష లేదా క్రిమినల్ అభియోగాలను ఎదుర్కొంటున్నారు. నివేదికలు, ప్రసారాల కోసం నోటీసులను తొలగిస్తారు. ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్య స్వేచ్ఛలను ట్రాక్ చేసే గోథెన్‌బర్గ్‌కు చెందిన ఇన్‌స్టిట్యూట్ విడుదల చేసిన 'డెమోక్రసీ రిపోర్ట్ 2025'లో భారతదేశాన్ని 'ఎన్నికల నిరంకుశత్వం'గా వర్గీకరించడంలో ఆశ్చర్యం లేదు. ఈ పరిస్థితులలో భారత కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ మీడియా కౌన్సిల్‌ను ఏర్పాటు చేయడానికి ఏదైనా చర్యను చేపడితే భాగస్వామ్య పక్షాలతో పూర్తి ప్రజా సంప్రదింపులు మీడియా సంఘాలు, జర్నలిస్టుల సంస్థలు ఇతర వాటాదారులతో ఏకాభిప్రాయం తర్వాత తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి.

**ఎస్.కె.పాండే – ప్రెసిడెంట్, ఎన్.ఎ.జె**
**సుజాత మధోక్ – ప్రెసిడెంట్ –**
**ఇంద్ర కుమార్ జైన్ – జనరల్ సెక్రటరీ, బి.జె.యు**

**ఎన్.కొండయ్య – సెక్రటరీ జనరల్ – ఎన్.ఎ.జె**
**డి.యు.జె జిగీష్ – జనరల్ సెక్రటరీ – డి.యు.జె**
**జి.ఆంజనేయులు – జనరల్ సెక్రటరీ, ఎ.పి.డబ్ల్యు.జె.ఎఫ్**

---




**హైదరాబాద్‌లో వసుధ టివి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. ఆ సందర్భంగా మీడియా రంగంలో పనిచేసిన, పనిచేస్తున్న సీనియర్ మహిళా జర్నలిస్టులను ఆహ్వానించి సత్కరించారు. ఆ కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకురాలు, నేషనల్ అలయెన్స్ ఆఫ్ జర్నలిస్టు జండర్ ఈక్విటీ కౌన్సిల్ కో చైర్‌పర్సన్ కె.మంజరిని సత్కరించారు.**




# మీడియా కమిషన్ ఏర్పాటు స్వాగతిస్తాం

జర్నలిస్టుల రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం మీడియా కమిషన్ ఏర్పాటుకు సూత్రప్రాయంగా అంగీకరించడం పట్ల ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. ఆంజనేయులు హర్షం వ్యక్తం చేశారు. మార్చి 28న ఇక్కడ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ఏపీ వర్కింగ్ జర్నలిస్టులు ఫెడరేషన్,ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టు అసోసియేషన్, ఏపీ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో విశ్వావసు ఉగాది నామ సంవత్సర. వేడుకలు అందరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆంజనేయులు మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల సాధనకు, జర్నలిస్టుల సంక్షేమానికి మీడియా కమిషన్ అవసరమని ఫెడరేషన్‌తో పాటుగా నేషనల్

**విశాఖలో జర్నలిస్టుల ఉగాది ఉత్సవం**

అలయెన్స్ ఆఫ్ జర్నలిస్ట్సు సుదీర్ఘకాలంగా పోరాడుతున్నాయన్నారు. దేశవ్యాప్తంగా జర్నలిస్టులపై దాడులు పెరుగుతున్నాయని,అలాగే అనేక ప్రాంతాల్లో హత్యలు జరుగుతున్నాయని ఇటువంటి వాటికి అడ్డుకట్ట వేసేందుకు మీడియా కమిషన్ ఎంతగానో తోడ్పాటు అందిస్తుందన్నారు. అయితే పార్లమెంటు సభ్యులు సిఫారసు చేసిన ప్రతిపాదనలు చూసిన తరువాత మాత్రమే స్పందించగలమని ఆయన స్పష్టం చేవారు. ఈ కమిషన్ ప్రతిపాదన మీడియాలో పనిచేస్తున్నవారి హక్కుల పరిరక్షణ కోసమా, లేక వారిని తమ నియంత్రణలో పెట్టుకునేందుకు అధికార యంత్రాంగం చేస్తున్న ప్రయత్నమా ముందుగా తెలుసుకోవాల్సి ఉందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ద్వారా జర్నలిస్టులు సమస్యలు పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. గౌరవ అతిథులుగా హాజరైన ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ డీకే బారువ, ఎ సి ఎ మీడియా మేనేజర్ జై కిషన్, ప్రముఖ సంఘ సేవకులు మట్టపల్లి హనుమంతరావు,శంకర్ ఫౌండేషన్ డిప్యూటీ జనరల్ మేనేజర్ బంగార్రాజు తదితరులు మాట్లాడుతూ. సమాజానికి జర్నలిస్టులు అందిస్తున్న సేవలు ఎంతో ప్రశంసనీయమన్నారు. అలాగే క్రమం




బ్రహ్మశ్రీ బులుసు సాయి కృష్ణ శర్మ నిర్వహించిన పంచాంగ శ్రవణములో ఆదాయం, వ్యయాలు ఆరోగ్యం, పంటలు వంటి అంశాలు విపులంగా వివరించారు... పలువురు జర్నలిస్టుల పిల్లలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి.మహిళలకు చీరలు, పిల్లలకు బహుమతులు, పంచాంగం పుస్తకాలు పంపిణీ చేసారు.. ఈ ఉగాది సంబరాలలో విశాఖ జిల్లా అధ్యక్షులు పి.. నారాయణ, కార్యదర్శి జి. శ్రీనివాస్ రావు, బ్రాడ్ కాస్ట్ అసోసియేషన్ కార్యదర్శి కె. మదన్, చిన్న, మధ్య తరహా తప్పకుండా జర్నలిస్టులు ఉగాదితో పాటు అనేక పండుగలు కూడా నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా తమ యూనియన్లు సేవలు అందిస్తున్నాయ న్నారు. తమ పరిధి మేరకు. జర్నలిస్టులకు సహాయం అందిస్తున్నామని, అందరు బాగుండాలి అన్నదే తమ లక్ష్యం అన్నారు... ఈ సందర్భంగా ప్రముఖ పండితులు






పత్రికల సంఘం అధ్యక్షులు జగన్ మోహన్, కె. శ్రీనివాస్, ఫెడరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీలు డి. రవి కుమార్, ఎ. సాంబశివరావు, గొడబ రాంబాబు, బండారు శివ ప్రసాద్, ఎంవీ రాజశేఖర్‌తో పాటు వందలాది మంది జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

**జర్నలిస్ట్ ధ్రువతార మానికొండ**

భారతీయ జర్నలిజంలో మానికొండ చలపతి రావు ధ్రువతారగా నిలిచారని ఆంధ్ర యూనివర్సిటీ ఆచార్యులు బాబీ వర్ధన్ కొనియాడారు.. సీనియర్ పాత్రికేయులు ఆకుల అమరయ్య రచించిన మానికొండ చలపతిరావు పుస్తకం ను ఆచార్య బాబీ వర్ధన్, జర్నలిస్ట్ నాయకులు జి.ఆంజనేయులు, కొండబాబు, రంగారెడ్డి, గంట్ల శ్రీనుబాబు, పి. నారాయణ తదితరులు చేతులు మీదుగా ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా బాబీ వర్ధన్ మానికొండ గొప్పతనం, జర్నలిస్ట్ గా ఆయన సాధించిన అద్భుతాలు, నిరాడంబర జీవితం, ఇతర విశేషాలు వివరించారు...ఈ పుస్తక రచన చేయడం తన అదృష్టం అని అమరయ్య పేర్కొన్నారు..ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన మానికొండ చలపతి రావు జీవితం భవిష్యత్ తరాలకు ఆదర్శం అన్నారు.. నాటి ప్రధాని నెహ్రు, ఇందిరా గాంధీ వంటి వారు సైతం మానికొండ వార్తలు, రచనలుతో పాటు జర్నలిజాన్ని నిటారుగా నిలబెట్టిన వ్యక్తిగా అభివర్ణించారని అమరయ్య తన ప్రసంగం లో పేర్కొన్నార

# అవనికి చేరిన సునీతా విలియమ్స్



దాదాపు ఎనిమిది నెలల అనంతరం అంతరిక్షం నుంచి భూమికి చేరిన సునీతా విలియమ్స్, బ్యారీ బుచ్ విల్‌మోర్‌లు ప్రయాణించిన వ్యోమ నౌక సురక్షితంగా భూమిని చేరింది. అనంతరం వారిని హ్యూస్టన్ తరలించారు.

తొమ్మిది నెలల పాటు అంతరిక్షంలో చిక్కుకుపోయిన నాసా వ్యోమగాములు సునీతా విలియమ్స్, బ్యారీ బుచ్ విల్‌మోర్‌లు ప్రయాణించిన వ్యోమ నౌక ఎట్టకేలకు భూమికి చేరుకొంది. భారత కాలమానం ప్రకారం.. మార్చి 19వ తేదీ తెల్లవారుజామున 3.27గంటలకు అమెరికాలోని ఫ్లోరిడా తీరంలోని సముద్ర జలాల్లో ఇది దిగింది. అప్పటికే అక్కడకు చేరుకున్న సహాయ బృందాలు క్రూ డ్రాగన్‌ను వెలికితీశాయి. ల్యాండింగ్ అనంతరం వీరిద్దరిని హ్యూస్టన్‌లోని జాన్సన్ స్పేస్ సెంటర్‌కు తరలించారు.అక్కడ వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు.

అయితే వారికి ఈ వైద్య పరీక్షలు ఎందుకంటే.. అంతరిక్షంలో గురుత్వాకర్షణ లేకపోవడం వల్ల కండరాల ద్రవ్యరాశి, ఎముకల సాంద్రత రెండూ తగిపోతాయి. అంతరిక్షంలో ఎముకలకు బరువు ఉండదు. అవి భూమిపై అనుభవించే అదే ఒత్తిళ్లకు లోబడవు కాబట్టి వాటి సాంద్రత తగ్గుతుంది. దీని వల్ల ఎముకలు పెళుసుగా మారి, విరిగిపోయే ప్రమాదం ఉందని వైద్యులు స్పష్టం చేశారు.

వ్యోమగాములు 6 నెలల కంటే ఎక్కువకాలం అంతరిక్షంలో ఉంటే, వాళ్లు భూమికి తిరిగి వచ్చినప్పుడు బోన్ ఫ్రాక్చర్ రిస్క్‌ను ఎదుర్కుంటారు. అలాగే వాళ్ల ఎముకల సాంద్రత తగ్గడం వల్ల వెన్నునొప్పి తదితర సమస్యలు ఎదురు కావచ్చునని వైద్యులు పేర్కొన్నారు. దీంతో ఎముకల సాంద్రతను పెంచడం కోసం వాళ్లకు 3 నెలల పాటు సప్లిమెంట్స్ ఇవ్వనున్నారు.

మరోవైపు అంతరిక్షంలోకి వెళ్లి.. 8 ఎనిమిది రోజుల్లో తిరిగి వస్తారని అంతా అనుకున్నారు. కానీ వ్యోమ నౌకలో అంతరాయం ఏర్పడడంతో.. 8 నెలల అనంతరం వారు భూమిపై తిరిగి వచ్చారు. దీంతో అటు సునీతా విలియమ్స్, ఇటు విల్‌మోర్ కుటుంబ సభ్యులు వీరిని కలిసే క్షణాల కోసం ఎదురు చూస్తున్నారు.

2024, జూన్ 5వ తేదీన ప్రయోగించిన బోయింగ్ వ్యోమనౌక "స్టార్‌లైనర్"లో సునీతా విలియమ్స్, బుచ్ విల్‌మోర్ అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేరుకున్నారు. ముందుగా అనుకున్న ప్రకారం ఈ ఇద్దరు వ్యోమగాములు వారం రోజులకే భూమికి చేరుకోవాల్సి ఉంది.అయితే, స్టార్‌లైనర్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో వ్యోమగాములు లేకుండానే అది భూమిని చేరుకుంది. దీంతో వారిద్దరు దాదాపు 9 నెలలుగా ఐఎస్ఎస్‌లోనే చిక్కుకుపోయారు. వారిని తిరిగి భూమ్మీదకు తీసుకొచ్చేందుకు నాసా స్పేస్ ఎక్స్ వ్యోమనౌక క్రూ డ్రాగన్‌ను ఐఎస్ఎస్‌కు పంపించింది. అది ఆదివారం అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంతో అనుసంధానమైంది. దీంతో సునీతా, విల్మోర్‌ల రాకకు మార్గం సుగమమైన సంగతి తెలిసిందే.



# సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

## సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ జయమ్మ

.ప్రతి వర్కింగ్ జర్నలిస్ట్ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ జయమ్మ తెలిపారు. సమాచార శాఖ ఆవరణంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ శ్రామ్ కార్డు ప్రయోజనాలు వర్తించే భీమా, నగర కమిటీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఏపీడబ్ల్యూజేఎఫ్ నగర అధ్యక్షుడు శివ శంకర్ అధ్యక్షత నిర్వహించారు. సమావేశానికి సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ జయమ్మ, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ సాంబశివ, లేబర్ అఫిసర్ రామ్ ప్రసాద్, ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మద్దిలేటి, రాష్ట్ర నాయకులు గోరంట్లప్ప, కె.బి శ్రీనివాసులు, ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు హుస్సేన్, జిల్లా కన్వీనర్ నాగేంద్రలు హాజరయ్యారు.ఈ సందర్భంగా డి.డి జయమ్మ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టుల సంక్షేమం కోసం చాలా పథకాలు ప్రవేశపెడుతున్నాయని వాటిని తెలుసుకుని ప్రతి వర్కింగ్ జర్నలిస్ట్ సద్వినియోగం చేసుకోవాలన్నారు. వృత్తి రీత్యా జర్నలిస్టులు ప్రమాదవశాత్తు ఏదైనా జరిగిన ఇన్సూరెన్స్ పరిహారం సౌకర్యం పొందేలా ఉంటుందన్నారు. ఇలాంటి అవగాహన సదస్సు ఏపీడబ్ల్యూజేఎఫ్ నిర్వహించడం జర్నలిస్టులకు చాలా ఉపయోగమన్నారు. అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ సాంబశివ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ శ్రామ్ కార్డు పేద, మధ్య తరగతి వారు 16 సంవత్సరాలు నుండి 59 సంవత్సరాలు కలిగి ఇన్ కమ్ ట్యాక్స్ చెల్లించకుండా, పీఎఫ్, ఈ ఎస్ఐ లేని ప్రతి ఒక్కరు దీనికి అర్హత కలిగిన వారని అసంఘటిత కార్మికులుగా ఉండే ప్రతి ఒక్కరు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. దీనివలన ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ అయితే ఒక లక్ష ,ప్రమాదంలో మరణిస్తే 2 లక్షలు, పూర్తిగా అంగవైకల్యం సంభవిస్తే 2 లక్షల రూపాయలు పొందే అవకాశం ఉందన్నారు. వీటికి దరకస్తూ, మరియు పాలసీ పొందడం అంత కూడా ఆన్ లైన్ లో వెసులుబాటు కల్పించారన్నారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ఏపీడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్టుల కోసం పెట్టడం చాలా సంతోషం అన్నారు. అనంతరం లేబర్ ఆఫీసర్ రామ్ ప్రసాద్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో,కార్మికులు ఎవరన్నా ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా జర్నలిస్టులు తెలుపగలరని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులకు ఈ శ్రామ్ కార్డు నమోదు చేసి లేబర్ కార్యాలయం అధికారులు అందించారు. అనంతరం ఏపీడబ్ల్యూజేఎఫ్ నగర కమిటీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రాష్ట్ర కార్యదర్శి మద్దిలేటి,రాష్ట్ర నాయుకులు గోరంట్లప్ప, కె.బి శ్రీనివాసులు,ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు హుస్సేన్,జిల్లా కన్వీనర్ నాగేంద్ర, నగర గౌరవాధ్యక్షులు శివకుమార్, నగర అధ్యక్షుడు శివశంకర్, నగర ప్రధాన కార్యదర్శి ఎర్రమల లు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ఏపీడబ్ల్యూజేఎఫ్ గుర్తింపు పొందిన సంఘంగా ప్రతి ఏడాది కార్మిక శాఖకు జర్నలిస్టుల నివేదికను అందిస్తుందని ప్రతి ఒక్కరు సభ్యత్వాన్ని నమోదు చేసుకుని జర్నలిస్టులు ఐక్యతగా తమ హక్కులను సాధించేలా ముందుకెళ్లాలని కోరారు. నగరంలో అట్టహాసంగా సభ్యత్వాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ సీనియర్ నాయకులు బసప్ప, శ్రీనివాసులు, ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వడ్డే శ్రీనివాసులు, సీనియర్ జర్నలిస్ట్ సత్యనారాయణ గుప్తా, జిల్లా నాయకులు బ్రహ్మయ్య, రాజశేఖర్ నాయుడు, పాణ్యం కార్యదర్శి సుజాత, కోశాధికారి మధు,, ఏపీడబ్ల్యూజేఎఫ్ నగర ఉపాధ్యక్షులు బాబు, పరుశురాం, నాయుకులు నర్సిరెడ్డి, శ్రీరామ్,సాక్షి సబ్ ఎడిటర్స్ గిరిబాబు,రహమతుల్లా, ఓబయ్య,జర్నలిస్ట్ లు శ్రీనివాసులు, రామకృష్ణ,రఫీక్ బాషా,భాస్కర్ రావు,తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కుల పరిరక్షణే ధ్యేయం

జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు ఏపీడబ్ల్యూజేఎఫ్ నిరంతరం కృషి చేస్తుందని ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోరంట్లప్ప పేర్కొన్నారు. మార్చి 5వ తేదీ ఎమ్మిగనూరు తాలూకా ఏపీడబ్ల్యూజేఎఫ్ విస్తృతస్థాయి సమావేశం పట్టణంలోని మక్బూల్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ సమావేశం తాలూకా అధ్యక్షులు కే షబ్బీర్ అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోరంట్లప్ప, జిల్లా కన్వీనర్ నాగేంద్ర మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు నిరంతరం కృషి సంఘమని, జర్నలిస్టులకు అక్రిడేషన్లు ఇచ్చే విషయంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని, జర్నలిస్టులకు ఇంటి స్థలం కేటాయించలేదని, జర్నలిస్టు పిల్లలందరికీ ఉచిత విద్యా లేదా 50శాతం ఫీజు రాయితీపై అందించాలని, దేశంలో 17 రాష్ట్రాల్లో 60 సంవత్సరాల నుండి జర్నలిస్టులకు పెన్షన్ 10000 వేల రూపాయలు అందిస్తుందన్నారు. అలాగే ప్రమాద బీమా ప్రభుత్వమే చెల్లించాలని, ఆరోగ్య భీమా సౌకర్యాన్ని పెంపొందించాలని డిమాండ్ చేశారు. ప్రతి జర్నలిస్ట తమ కుటుంబ శ్రేయస్సుకోసం ఈశ్రమ్ కార్డును చేయించుకోవాలని తెలిపారు. పట్టణంలో ఇతర సంఘాల నుండి 25 జర్నలిస్టులు ఏపీడబ్ల్యూజేఎఫ్ లో చేరారు. యూనియన్ తాలూకా గౌరవ అధ్యక్షులు చంద్రశేఖర్ దేవేంద్ర మూర్తి సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎంపిక చేశారు.

**నూతన కార్యవర్గం ఎంపిక**

ఏపీడబ్ల్యూజేఎఫ్ ఎమ్మిగనూరు తాలూకా నూతన కార్యవర్గంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూనియన్ అధ్యక్షులుగా ఎస్ .కే. షబ్బీర్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా యు.యు.రామకృష్ణ (టీవీ9), కార్యదర్శిగా నాగరాజ్ (సాక్షి), ఆర్గనైజింగ్ సెక్రటరీగా దేవి శంకర్ (చంద్రవార్త), ఉపాధ్యక్షులుగా వై. వెంకటేశ్వర్లు, జిలాన్ భాష (సూర్య) రాజేష్ (న్యూస్ టుడే), గజేంద్ర, సహాయ కార్యదర్శిలుగా బంగారు వీరేష్, శంకర్ (ఆంధ్రప్రభ), ప్రసాద్ (ఆరోగ్యమిత్ర) రాజు (రాజు టీవీ ), కోశాధికారిగా రహిమాన్ (మన తెలుగు టీవీ ), ఖాదర్ బేగ్, గౌరవ సలహాదారులుగా ఖాసిం ( వన్ వేషన్), గిప్సన్ (ఆంధ్రప్రభ), రఘునాథ్ (సూర్య), న్యాయ సలహాదారులుగా శ్రీనివాసులు, విజయ్‌లతో పాటు నందవరం గోనెగండ్ల మండలాల విలేకరులతోపాటు చోటు కల్పించారు. వీరితోపాటు 11 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

# జర్నలిస్టులకు ఆర్థిక సహాయం

జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నామని తన పరిధి మేరకు సహాయం కూడా చేస్తున్నట్లు ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు పేర్కొన్నారు. ఈ మేరకు ఫిబ్రవరి 22 అక్కయ్యపాలెం జంక్షన్ వద్ద ఒక ప్రయివేటు కార్యాలయంలో పలువురు జర్నలిస్టులకు గంట్ల శ్రీనుబాబు చేతులు మీదుగా రూ.55 వేలు ఆర్థిక సహాయం అందించారు.తాను సొంతంగా జర్నలిస్టులకు అందజేసామన్నారు. ఇటీవలే తీవ్ర అనారోగ్యానికి గురై కోలుకున్న సీనియర్ పాత్రికేయులు, కవి, రచయిత బి.ఎస్. చంద్రశేఖర్ కు రూ.15వేలు, అలాగే పాతనగరంలో హిందూరీడింగ్ రూమ్ వద్ద నివాసముంటున్న పైలా అర్జునరావు కుమార్తె అనారోగ్యానికి గురికావడంతో వారికి రూ.15వేలు సహాయాన్ని శ్రీనుబాబు అందజేశారు. అలాగే విశాఖ వాయిస్‌లో విధులు నిర్వహిస్తున్న పాత్రికేయుడు వెంకటేష్ మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులకు రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. మరో సీనియర్ పాత్రికేయుడికి రూ.15వేలు అందజేసినట్లు శ్రీనుబాబు చెప్పారు. జర్నలిస్టులందరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఒక వైపు విధులు నిర్వహిస్తూనే మరో వైపు తమ ఆరోగ్యాన్ని,కుటుంబాలను కూడా కాపాడుకోవాలని పేర్కొన్నారు. కరోనా సమయంలో సైతం తాను సొంతంగా జర్నలిస్టులకు నిత్యవసర వస్తువులతో పాటు వేర్వేరు రూపాల్లో సహాయం చేసినట్లు చెప్పారు. అంతేకాకుండా రెండు దశాబ్ధాలుగా తన పరిమితి మేరకు జర్నలిస్టులకు అండగా ఉంటూ తనకు తోచిన రీతిలో సహాయ పడుతున్నట్లు చెప్పారు. ఇక కూటమి ప్రభుత్వం జర్నలిస్టులకు ప్రమాధ బీమా సదుపాయం పునరుద్దరించాలని అలాగే సిఎం సహాయ నిది నుంచి ఆర్థిక సహాయం అందించ్చే విధంగా దృష్టిసారించాలని శ్రీనుబాబు కోరారు. వాటివల్ల జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులకు చాలా భరోసా కలుగుతుందన్నారు.

# సమస్యలపై కూటమి నేతలకు వినతులు

జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులు కోసం ప్రతీ ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా మార్చి 28 న ఉగాది సంబరాలు నిర్వహించనున్నట్లు ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీను బాబు తెలిపారు..ఇక్కడ అక్కయ్య పాలెం జంక్షన్ లోని ఒక ప్రైవేట్ హోటల్ లో ఏపీ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్, బ్రాడ్ కాస్ట్, స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ విశాఖ యూనిట్ కార్య వర్గ సమావేశం నిర్వహించి పలు అంశాలకు సంబందించి చర్చించారు.. ఈ సందర్భంగా గంట్ల శ్రీను బాబు మాట్లాడుతూ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ఈ సంబరాలు అత్యంత ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు..ఆరోజు ఉదయం ఆల్పాహారము నుంచి మద్యాహ్నం విందు వరకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు..సాంస్కృతిక కార్యక్రమాలు, కవి సమ్మేళనం, పంచాంగ శ్రవణము నిర్వహించి పంచాంగ పుస్తకాలు అందచేస్తామన్నారు..లక్కీ డీప్ ఏర్పాటు చేసామన్నారు.. జర్నలిస్టులకు సంబందించిన పలు సమస్యలు పదకాలు అమలు కోసం రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో నిధులు కేటాయించాలని,జర్నలిస్టులకు తక్షణమే ఇళ్ల స్థలాలు, ఇండ్లు కేటాయించాలన్నారు. కూటమి ప్రభుత్వం గతంలోనే ఇందుకు సంబంధించి హామీలు ఇవ్వడం జరిగిందని తెలుగుదేశం పార్టీ తమ మేనిఫెస్టోలో కూడా జర్నలిస్టులకు సంబంధించి రూపకల్పన చేసిందన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి నారా లోకేష్ లకు తమ రాష్ట్ర కార్యవర్గం ద్వారా వినతులు అందజేశామన్నారు. కాబట్టి జర్నలిస్టుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని గంట్ల శ్రీను బాబు కోరారు. ఏపీ వర్కింగ్ జర్నలిస్టులు ఫెడరేషన్ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు. పి నారాయణ కార్యదర్శి జి శ్రీనివాసరావులు మాట్లాడుతూ గత నెల 20 నుంచి నేటి వరకు సుమారు 650 మంది వర్కింగ్ జర్నలిస్టులు తమ యూనియన్ లలో సభ్యత్వాన్ని నమోదు చేయించుకున్నట్లు చెప్పారు. త్వరలోనే అనకాపల్లి అల్లూరు జిల్లాల సభ్యత్ నమోదు కార్యక్రమం కూడా పూర్తి చేయనున్నట్లు వీరు వివరించారు. రాష్ట్ర కార్యవర్గం ద్వారా సభ్యులు జాబితా అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ధవలేశ్వరం రవికుమార్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎ. సాంబ శివరావు, బ్రాడ్ కాస్ట్ అధ్యక్షులు ఇరోతి ఈశ్వర్ రావు, కార్యదర్శి కె. మదన్, స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్ మోహన్, కార్యదర్శి కొచ్చెర్ల శ్రీనివాస్,గాజువాక, మధురవాడ,యూనియన్ నేతలు గొడబ రాంబాబు, ఆనంద్,రంగ ధామము, కోశాధికారి సీతా రామ మూర్తి, రాజశేఖర్, నాయుడు గణపతి, బొబ్బర ప్రసాద్, రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల సంక్షేమం కోసం వంద కోట్లు

### ఆలూరులో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లా నాయకులు

రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం వంద కోట్ల బడ్జెట్ కేటాయించాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కన్వీనర్ నాగేంద్ర డిమాండ్ చేశారు.ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆలూరు నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జ్యోతిబసు భవన్ లో నియోజకవర్గ అధ్యక్షులు మోహన్ రాజు అధ్యక్షత న నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కన్వీనర్ నాగేంద్ర,కర్నూలు నగర కార్యదర్శి ఎర్రమల, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కృష్ణ మాట్లాడుతూ రోజు రోజుకు జర్నలిస్టులపై దాడులు పెరుగుతున్నాయని, వృత్తి రీత్యా తిరుగుతూ మానసిక ఒత్తిళ్లతో గుండె పోటు వల్ల అకాలమరణం పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.జర్నలిస్టుల పై దాడులను అరికట్టడానికి హడక్ కమిటీలు తక్షణమే ఏర్పాటు చేయాలని ,జర్నలిస్టుల నిధికి వందకోట్లు బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు.ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా,రాష్ట్ర మహాసభల్లో చర్చించి భవిషత్ కార్యాచరణ రూపొందిస్తామ్మన్నారు. ప్రతి జర్నలిస్ట్ తమ సభ్యత్వాన్ని పొందాలని జర్నలిస్టుల పక్షాన ఏపీడబ్ల్యూజేఎఫ్ రాజీ లేని పోరాటాన్ని చేస్తుందన్నారు. జిల్లా వ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ఆలూరు నియోజకవర్గంలో జర్నలిస్టులకు రక్షణ లేకుండా పోయిందని జర్నలిస్టుల పై జరుగుతున్న దాడుల్లో సగం పైగా ఆలూరు నియోజకవర్గంలో జరగడం బాధాకరమని తెలిపారు.జర్నలిస్టుల కు రక్షణ చట్టాన్ని అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆలూరు నియోజకవర్గ నాయకులు పాండురంగ,హుసేన్, కాశీం,వెంకటేష్, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

# నాటి ఈనాడు "పత్రశాయి" గుర్తుందా..!

కొండ్రెడ్డి లక్ష్మి శ్రీనివాస్







దేశవ్యాప్త ప్రసిద్ధి చెందిన తూర్పుగోదావరి జిల్లా కడియం నర్సరీల గురించి అందరికీ తెలిసిందే. ఇక్కడ నర్సరీ రైతులు దేశ విదేశాలలోని ప్రత్యేకమైన మొక్కలను ఇక్కడకు తీసుకొస్తూ ఉంటారు. ఇక్కడినుంచి అనేక ప్రత్యేక మొక్కలు విదేశాలకు ఎగుమతి చేస్తుంటారు. అయితే సుమారు ఇరవై ఏళ్ల క్రితం అంటే 2005లో ఈనాడు మెయిన్ ఎడిషన్ మొదట పేజీలో ఒక వార్త ప్రచురించారు. దేశంలోని అన్ని ఎడిషన్ లోనూ ఆ వార్త వచ్చింది. ఆ వార్త ఏంటంటే నీటిలో తేలియాడే ఆకుపై పసిపాప పాలు తాగుతూ పడుకుంది. అదీ ఆ మొక్క ప్రత్యేకత. మన దేశానికి ఈ మొక్క అప్పుడే పరిచయమైంది. దేశవ్యాప్తంగా పెద్ద చర్చనీయాంశమైంది.

రాజమహేంద్రవరం కేంద్రంగా సుదీర్ఘ కాలం పాటు ఈనాడు ఫోటో జర్నలిస్టుగా పనిచేసిన మిత్రులు శ్రీనివాస్ పట్నాయక్ ఈ నర్సరీలలో ఎన్నో ప్రత్యేకమైన ఫోటో వార్తలు ఇచ్చారు. నిత్యం ఇక్కడ మొక్కల్లోని ప్రత్యేకతను గుర్తించడానికి కళ్లల్లో లెన్స్ లు వేసుకుని తిరిగేవారు. ఒకరోజు ఆయనకు వేమగిరి జాతీయ రహదారి పక్కన ఉన్న సుందరరామ రాజు గారి నర్సరీలో పెద్దపెద్ద ఆకులతో ఉన్న విక్టోరియా అమెజోనికా(ప్రపంచంలోనే పెద్ద ఆకులు కలిగిన నీటి మొక్క) ఈ మొక్క కనిపించింది. మనం నీటిలో తేలియాడే తామరాకులను చూస్తుంటాము కదా అదే లక్షణాలతో ఈ పెద్ద పెద్ద ఆకులున్న మొక్క ఆయన్ని విశేషంగా ఆకట్టుకుంది. దీని ప్రత్యేకత ఏంటని రైతు ను అడగగా ఈ ఆకు మీద నాగుగైదు నెలలు పైబడిన పిల్లలు పడుకున్నా నీటిలో మునగరని, అంత బలమైన ఆకులని వివరించారు. దక్షిణ అమెరికా నుంచి రైతు సుందర రామరాజు రెండు సార్లు తీసుకొచ్చినా ఇక్కడ అవి జీవించలేదు. మూడవసారి తెప్పించి చాలా జాగ్రత్తలతో పోషించగా ఆ మొక్క ఇటువంటి ఆకులను ఇచ్చింది.

అంతే ఎలాగైనా ఆకుపై పాప లేదా బాబును పడుకోబెట్టి ఫోటో తీయాలి అనుకున్నారు పట్నాయక్. కానీ అలా పిల్లలను పడుకోబెట్టడానికి ఏ తల్లిదండ్రులు ఇష్టపడలేదు. చివరకు ఆ నర్సరీలో పనిచేసే కూలీలు కూడా ధైర్యం చేయలేదు. దీంతో అప్పటి కడియం ఈనాడు విలేఖరిగా ఉన్న మిత్రుడు తోకల శ్రీనివాసుకు ఈ బాధ్యత అప్పగించారు. ఆయన తన పలుకుబడి ఉపయోగించి చుట్టుప్రక్కల వారిని ఎంత బ్రతిమలాడినా అంగీకరించలేదు. చివరికి తోకల శ్రీనివాసరావుకు రాజమండ్రిలో ఉండే దగ్గర బంధువైన కామిరెడ్డి సూర్య ప్రకాష్ పై ఒత్తిడి తీసుకొచ్చారు. శ్రీనివాసరావు మాట తీయలేక ఇష్టం లేకపోయినా తన ఆరునెలల పాపను తీసుకొచ్చి ఈ ఆకుపై పడుకోపెట్టారు. అంతే పట్నాయక్ కెమెరా క్లిక్ మంది. అద్భుతమైన ఫోటో ఆవిష్కరించింది. వారు పడ్డ కష్టం ఫలించింది. ఇటువంటి ఫోటోలను హైలైట్ చేయడంలో ఈనాడు దినపత్రిక ఎప్పుడూ ముందుంటుంది. పెద్ద ఫోటో తో ప్రముఖంగా "పత్రసాయి"(ఆకుపై పడుకున్న శ్రీమహావిష్ణువు) హెడ్డింగ్‌తో ప్రముఖంగా ప్రచురించడంతో నాటి పాఠకులను విశేషంగా ఆకట్టుకుంటుంది. జర్నలిస్టు, ఫోటో జర్నలిస్టు ఇద్దరు శ్రీనివాసరావు లకు ఈనాడు యాజమాన్యం అభినందిస్తూ బహుమతులు అందించారు.

మరి ఈ ఫోటో పక్కన ఉన్న ఆ డాక్టరమ్మ ఎవరు అనేకదా మీ అనుమానం. పాల డబ్బాతో ఆకుపై పడుకున్నా ఆ పసిపాపే ఈ డాక్టరమ్మ. పసి ప్రాయంలోనే ఎందరో దీవెనలు అందుకున్న ఈ అమ్మాయి జనరల్ కేటగిరిలో కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజీ ఎంబిబిఎస్ సీటు సంపాదించింది. ప్రస్తుతం ఆ కాలేజీలో మొదటి సంవత్సరం చదువుతుంది. పేరు కామిరెడ్డి సాయి సత్య రత్న శ్వేత. సెలబ్రిటీల పిల్లల కంటే ఎక్కువగా ఆరు నెలల వయసులోనే ఈ అమ్మాయి అందర్నీ ఆకట్టుకుంది ప్రస్తుతం చదువుల తల్లిగా పేరు తెచ్చుకుంది. ఆనాడు ఇష్టం లేకపోయినా ఈ ఫోటోకు ఒప్పుకున్నా ఇప్పుడు ఆ అమ్మాయితో పాటు కుటుంబ సభ్యులు అదృష్టంగా భావిస్తున్నారు.

మరి దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గారి పక్కన బక్కబలసగా ఉన్న ఆ వ్యక్తి ఎవరనేది తెలుసుకోవాలి కదా... ఆయనే ఫోటో జర్నలిస్టు శ్రీనివాస్ పట్నాయక్. మరి ముఖ్యమంత్రితో కలిసి ఉన్నది ఎందుకు పెట్టారు అనుకుంటున్నారా..? ఆ ఫోటోకు ప్రతిఫలమే ఈ ఫోటో. పట్నాయక్ తీసిన ఈ అమ్మాయి ఫొటోకు మెచ్చి అప్పటి రాష్ట్ర ప్రభుత్వం 2005 సంవత్సరానికి ఉత్తమ ఫోటోగ్రఫీ అవార్డును ఇచ్చింది. ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిగారి చేతుల మీదుగా ఈ అవార్డును అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందంటారు పట్నాయక్ గారు.



# చిన్న, మధ్యతరహా పత్రికలకు అండ

## ప్రభుత్వ ప్రకటనలతో ప్రోత్సాహం: ఫెడరేషన్ డిమాండ్

చిన్న, మధ్య తరహా పత్రికలకు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ పూర్తిస్థాయిలో అండగా నిలుస్తుందని ఎపిడబ్ల్యుజెఎఫ్ కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు అన్నారు. విశాఖ పౌరగ్రంథాలయంలో ఫిబ్రవరి 19న ఏపీ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ విశాఖ యూనిట్ అధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో జర్నలిస్టులంతా తమ సమస్యలను, ఇబ్బందులను తెలియజేశారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, ఫెడరేషన్ విశాఖపట్నం జిల్లా అధ్యక్షుడు పి. నారాయణ్‌లు మాట్లాడుతూ, చిన్న, మధ్య తరహా మాసపత్రికలకు ప్రభుత్వపరంగా న్యాయం చేసేందుకు తమ వంతు ప్రయత్నాలు చేస్తామన్నారు. ప్రధానంగా ఎంప్యానెల్మెంట్ తో సంబంధం లేకుండా అక్రిడిటేషన్ల ప్రక్రియను సులభతరం చేయాలని అలాగే, ప్రతి నియోజకవర్గానికి ఒక అక్రిడేషన్ మంజూరు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. అలాగే, అర్హత ఉన్న పత్రికలకు తప్పనిసరిగా ఎంప్యానెల్మెంట్ ప్రక్రియను పూర్తి చేయాలని కోరుతామన్నారు. అలాగే ప్రభుత్వపరంగా ఏటా చిన్న, మధ్య తరహా పత్రికలకు కూడా అవసరమైన మేరకు ప్రకటనలిచ్చి ప్రోత్సహించాలన్నారు.

సమాజంలో పెద్ద పత్రికలతో పాటు చిన్న పత్రికలు కూడా నిరంతరం ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్నాయన్నారు. ఇళ్ల స్థలాల ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. అయితే సమావేశంలో తీర్మానించిన అంశాలను విజయవాడలో కూటమి నేతలకు వినతిపత్రాలు అందజయడంతోపాటు, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, కమిషనర్‌కు నివేదిస్తామన్నారు. అలాగే అవసరమైతే మంత్రి నారా లోకేష్‌కు వినతిపత్రం అందజేసి ఆయా సమస్యలను పరిష్కరించాలని కోరడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో స్మాల్ అండ్ మీడియం న్యూస్పేపర్స్ అసోసియేషన్ విశాఖ యూనిట్ అధ్యక్షుడు జగన్మోహన్, కార్యదర్శి కె.శ్రీనివాసరావు, బ్రాడ్ కాస్ట్ అధ్యక్షుడు ఇరోతి ఈశ్వరరావు, కార్యదర్శి కె.మదన్‌తోపాటు చిన్న, మధ్య తరహా పత్రికల నుంచి సుమారు వంద మంది జర్నలిస్టులు, వివిధ పత్రికలకు చెందిన సంపాదకులు, ఆయా అసోసియేషన్ల నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నేతలు గంట్ల శ్రీనుబాబు, నారాయణను ఘనంగా సత్కరించారు.



# కాళ్లేతులు లేని సాహిత్యం

– కె ఎన్ వై పతంజలి

'మాయాబజార్' అందరికీ ఇష్టమైన సినిమా. అందులో ఘటోత్కచుడూ, అతడి అనుంగు పరివారం సృష్టించిన మాయాబజారూ, అందులోని విందు వినోదాలూ, 'వివాహ భోజనంబు' పాటా తెలుగు ప్రజల సాంస్కృతిక స్మృతి పథంలోంచి ఎన్నటికీ చెరిగిపోనివి. అయితే ఇందులో ఒక తమాషా వుంది. మాయాబజారు సృష్టించిన వారు రాక్షసులు. అందులో విడిది చేసిన వారు కౌరవులు కురు వంశ క్షత్రియులు. వంటలు తయారు చేసిన వారు రాక్షసులు. భోజనాలు చేసిన వారిలో శర్మా, శాస్త్రి తప్ప మిగిలిన వారు రాక్షసులో, కౌరవులో అయి తీరతారు. అవునా? సినిమా తీసినవారు రెడ్డి కులస్తులు. సినిమా డైరెక్ట్ చేసిన వారు పెదరెడ్డిగారు. కానీ అది బ్రాహ్మల సినిమా అయిపోయింది.

క్షత్రియుల కోసం రాక్షసులు బ్రాహ్మణ శాకాహార భోజనాలు వండుతారు. అప్పడాలు, దప్పళాలు, పులిహోర, దద్దోజనం, ఆకుకూర పులుసులు, కాయగూర కూరలు, రకరకాల పిండి వంటలు, అన్నీ కూడా ఘటోత్కచుడు చక్కగా బ్రాహ్మల పిల్లవాడిలాగా తిన్నాడు. సినిమాలో ఆ భోజన దృశ్యం ఎంత రక్తికట్టిందో తెలియని వారెవరు? శుభకార్యాల రోజున బ్రాహ్మణేతరులు కూడా మాంసా హారాల్ని ముట్టుకోరు. నిజమే కానీ పెళ్లి ముందురోజు, పెళ్లి తరువాత రోజూ నిక్షేపంగా తింటారు. ఇంతకూ ఇది మాయాబజార్ లో డైరెక్టర్ పప్పులో కాలు వేశారని చెప్పడం కోసం ప్రస్తావించలేదు. శాకాహార భోజనానికి ఉన్నంత ప్రాచుర్యం, ప్రచారం మాంసాహారానికి లేదని చెప్పడం కోసం మాత్రమే.

బాతు మాంసం కూడ ఆవపెట్టి మజ్జిగపులుసు లాగా వండితే ఎంత మజాగా వుంటుందో ఎప్పుడైనా చూశారా? పోనీ చదివారా? నెత్తళ్లు, చుక్కకూర వేడి అన్నంలో కలిపి తింటేనూ, అడవి పంది ఓర్ల పులుసు కలిపిన అన్నం తింటూ కొబ్బరిముక్క లాగా వుండే దాని ఓరుని మునిపంట కసక్కని కొరుకుతుంటేనూ ఎంత కమ్మగా వుంటుందో తెలుసునా? కణుజు మాంసం కూర్లో వేడివేడి పూరీలు అద్దుకు తింటుంటే జిహ్వకు ఎంత పండుగగా వుంటుందో గమనించేరా? పీత కాళ్లలోని ములుగు మధురంగా, నాజూకుగా నోటిలో వెన్నపూస లాగా కరగక ముందే గొంతులోకి జారిపోతుందని తెలుసునా? తిత్తి తీసేసిన కుందేలును పొట్లం మాంసంగా వండి ఎపుడైనా తిన్నారా? ఇసుక దొంది చేపల్లోని చిరుచేదునూ, బులకొక్కులనే చేపల్లోని చిరుతీపినీ మీ నాలుక గుర్తించిందా? బైట వర్షం పడుతుంటే వేడి చేపల పులుసులో వేడివేడి అన్నం తింటుంటే చెవిలోంచి ఆవిర్లు ఎప్పుడైనా వచ్చాయా? చాతకాని వాడెవడో కోడిని కోస్తే సేసి కట్టుతెగిపోయి మాంసమంతా చేదెక్కిపోవడం గుర్తున్నదా?

మంచి మంచి పుట్టకొక్కులు పీక్కొచ్చి కూర వండించుకు తిన్నారా? చిన్న ఈతచెట్టును నరికేసి దాని మొవ్వలోని

గుజ్జును ప్రాణప్రదంగా భావిస్తూ తిని వాత పరుస్తుందేమోనని భయ పడ్డారా? తాటిటెంక రెండుగా నరికి దానిలోని కురిడీ ఎంతవర్ణనా తీతమైన రుచిగా వుంటుందో గుర్తున్నది కదా? నల్లేరు పులుసు నచ్చుతుందా?

వెల్లుల్లి పాయలూ, తెలకపిండీ కలిపి కూర చేస్తే ఏ మాత్రం భోజనం ఆ పూట ఎక్కువ తింటారు. ఉడుం మాంసం దొరికితే ఒదులుతారా? ఏదుపంది మాంసంతో ఎలాంటి కూరలు చేయవచ్చో తెలుసునా? చచ్చు వాతమొస్తే పోలుగు పిట్టల కూర ఏమైనా పనికి వస్తుందా? ఈసుళ్ళు వేయించుకు తింటే ఇతరులు నవ్వుతారా? ఉడత మాంసం కమ్మగా వున్నదంటే ఎవరైనా అసహ్యించు కుంటారా? అడవి పంది మాంసాన్ని దంచి తయారు చేసిన ఆయుర్వేదం మందు పునర్ యవ్వనాన్ని ప్రసాదించుతుందంటే నమ్ముతారా? ఇంట్లో ఎలుకల్ని చంపి పారేసినా, పంట పొలాల్లోని ఎలుక లను కొందరు హాయిగా తింటారని తెలుసునా?

ఇందులో చాలామందికి చాలా విషయాలు తెలియకపోవచ్చు. తొంభై అయిదు శాతం ప్రజలు ఏమి తింటు

న్నారో మన పుస్తకాల్లో ఎవరూ రాయరు. మాంసం తినే ప్రజలు మాంసాన్ని 'నీచు' అని సిగ్గులేకుండా వ్యవహరిస్తారు. ఫలానీ వారు ఫలానా తింటారని రాయనక్కర్లేదు. కథ రాసినపుడో, పాట కట్టినపుడో, నవలలో ఏదో సందర్భం వచ్చినపుడో భోజనాల ప్రస్తావనే రాదా? మాయా బజార్ లో రాలేదా? గంటి వెన్నులను ఊచకొట్టి ఆ గింజలు నలుపుతూ ఒక రైతు కథలో ప్రవేశించవచ్చు గదా!

తిండి గురించే గాదు, చావుల గురించి కూడా తెలుగునాట ఊహించనలవి కాని వైవిధ్యం ఉంది. కంసాలి శవాన్ని కూచోబెట్టి స్మశానానికి తీసుకు పోతారని అందరికీ తెలుసునా? ఇంత ప్రాచీనమైన తెలుగు సాహిత్యంలో ఎపుడైనా కంసాలి శవం కనిపిం చిందా? చాలా కులాల్లో స్త్రీలకు మారు మనువు లుండేవి. భర్తని కులపెద్దల సాక్షిగా వొదిలేసి వేరే మగాడ్ని హాయిగా పెళ్ళి చేసుకుని, అవసర మైతే అతడిని కూడా వదిలేసి వేరే మనిషిని పెళ్ళాడేవారు. వారి గౌరవానికి ఎలాంటి లోపమూ వుండేది కాదు. ఇలాంటి మారు మనువుల కథలు

మనకెపుడూ ఎందుకు రాలేదు?

అలాగే, తెలుగు జీవితంలో చాలా విషయాలు అదృశ్యం అయి పోయాయి. సరైన లెక్క తీసేనాథుడే దొరికితే ఎన్ని కులాలు, జాతులు, వృత్తులు అంతరించి పోయినాయో లెక్క తేలుతుంది. డి.ఎఫ్. కార్మికేల్ దొరలాంటి మహానుభావులు పనిగట్టుకు సేకరించిన లెక్కలు నిండా నూరేళ్ల క్రితంవే. విశాఖ మండలం అని నాడు ఆయన పేర్కొన్న ప్రాంతాలలో అప్పటికి గుర్తించిన అనేక కులాలు ఇప్పుడు లేవు. నాగాసపు జాతి ఏమైనది? కొమ్మదాసర్లు, మాల దాసర్లు ఏమైపోయారు? శెట్టి బలిజలు ఇప్పుడెక్కడ? కజ్జెపువాళ్లు, నెయ్యల వాళ్ళు, మొండికూట్లు, విప్ర వినోదులు ఏమైనారు? నల్ల చీనావాళ్లు ఎవరు? ఈ జనమంతా జీవితంలో భాగంగా వున్న సంగతి ఇంగ్లీషు దొరలూ, శాస్త్ర వేత్తలూ చెబితే తెలుస్తుంది గానీ తెలుగు సాహిత్యం చదివితే ఎందుకు తెలియటం లేదు? అశోకుడనే చక్రవర్తి ఉత్తర హిందూ స్థానం నుంచి వచ్చి కళింగ రాజ్యాన్ని సర్వనాశనం చేసినట్టు తెలుసుకానీ ఆ కళింగరాజు ఎవడో మనకు ఎందుకు తెలియదు? ఇండో చైనా దేశాలను ఆక్రమించి, రాజ్యాన్ని స్థాపించి శతాబ్దాల తరబడి ఏలిన కళింగ రాజులు తెలుగువారే అయినప్పటికీ వారి గురించి 'జయవర్మ' అనే పేరు తప్ప మనకెవరికీ ఏమీ ఎందుకు తెలియదు?

బహుశా తెలుగువారికి ఇపుడూ, అపుడూ కూడా తెలిసిన విషయాల మీద రాయాలన్న ఆసక్తి లేకపోవడం దానికి ఒక కారణం కావచ్చు. ఉన్నది ఉన్నట్టు ఎవడైనా రాయగలడు, ఆఖరికి తెల్ల దొరలు కూడా రాయగలరు. వున్నది లేనట్టు మనం తప్ప మరొకరు రాయలేరని మన లోపల ఒక నమ్మకం వుండవచ్చు.

మనము రాసినదే ఉన్నది, కడమది కల్ల అని మరో నమ్మకం కూడా మనవారిలో వుండవచ్చు. అపుడు కూడా ఆ ప్రమాదాలు సంభవం. కారణాలు ఇంకా గంభీరమైనవి వేరేగా వుండవచ్చు. ఏక్సిడెంట్ కారణాలు మనం కనిబెట్టలేకపోవచ్చు గానీ ఫలితాలు అనుభవిస్తున్నాం. కాళ్ళూ చేతులూ సవ్యంగా లేని సాహిత్యాన్ని చూస్తున్నాం.

# జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వానికి నివేదిక

చిన్న,మధ్య తరహా పత్రికల సమస్యలపై జర్నలిస్టులు అందించిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని విశాఖ జిల్లా రెవెన్యూ అధికారి(డిఆర్వో) భవానీ శంకర్ తెలిపారు. ఫిబ్రవరి 21న ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఆధ్వర్యంలో బ్రాడ్‌కాస్ట్, స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్లకు చెందిన పలువురు జర్నలిస్టులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డీఆర్వోను కలసి వినతిపత్రం అందజేశారు. విశాఖపట్నంలోని చిన్న పత్రికలకు సంబంధించిన జర్నలిస్టులు ఒక సమావేశం ఏర్పాటుచేసుకుని వారు ఎదుర్కొంటున్న సమస్యల గురించి చర్చించి ఆ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చేందుకు ఈ వినతిపత్రం రూపొందించినట్టు ప్రతినిధివర్గం డిఆర్వోకు తెలియజేసింది. ఈ సందర్భంగా ఎపిడబ్ల్యుజెఎఫ్ కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు చిన్న,మధ్య తరహా పత్రికలకు సంబంధించిన సమస్యలను డిఆర్వోకు విపులంగా వివరించారు. అనంతరం డిఆర్వో వాటిని నిశితంగా పరిశీలించి కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి ఆయా వినతులను పంపిస్తామన్నారు. చిన్న.మధ్య తరహా పత్రికలకు నిబంధనల ప్రకారం ప్రకటనలిస్తున్నట్లు డీఆర్వో చెప్పారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కోసం తమ వంతు సహకారం అందిస్తా మని, సమ న్యాయం పాటిస్తామని డి అర్ ఓ చెప్పారు..అనంతరం పాత్రికేయులతో ఫెడరేషన్ కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, విశాఖపట్నం జిల్లా శాఖ అధ్యక్షుడు పి.నారాయణ్ మాట్లాడుతూ అర్హతలు కలిగిన చిన్న,మధ్య తరంహా పత్రికలకు వెంటనే ఎంప్యానల్ మెంట్ ప్రక్రియను పూర్తిచేయాలని, అలా వెంటనే వీలుకాని పక్షంలో అర్హత కలిగిన పత్రికలకు సమానంగా అక్రిడేషన్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు చెప్పారు. ఇక చిన్నపత్రికలకు ప్రతి ఏటా ప్రకటనలిచ్చి ప్రోత్సాహం అందించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి శ్రీనివాస్ రావు, బ్రాడ్ కాస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు ఇరోతి ఈశ్వరరావు, కార్యదర్శి మదన్, చిన్న పేపర్ల అసోసియేషన్ అధ్యక్షులు జగన్ మోహన్ రావు, కార్యవర్గ సభ్యులు డిపి నాయుడు, వరప్రసాద్ ,బి ప్రసాద్ ,నెలరోజు, చక్రవర్తి ,రాజశేఖర్ ,వెంకటరెడ్డి, %దీ%.నాయుడు, శ్రీలత, రేణుక, పట్నాయక్, శిరీష, వసంత్, గణేష్ రెడ్డి, జీవన్, తదితరులు పాల్గొన్నారు

సర్క్యులర్ నెం. 56/2021/ప్రధానకార్యదర్శి దిః 01-03-2025

రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు, జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులకు,

మిత్రమా!

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (ఎ.పి.డబ్ల్యు.జె.ఎఫ్) కార్యవర్గ సమావేశం 2025 ఫిబ్రవరి 28వ తేదీ విజయవాడలోని ఎం.బి.భవన్‌లో ఉదయం 11 గంటలకు జరిగింది. సమావేశానికి అధ్యక్షులు ఎస్.వెంకట్రావు అధ్యక్షత వహించారు. సమావేశ ఆరంభంలో గత సమావేశం నుంచి ఇటీవలికాలం వరకు మరణించిన జర్నలిస్టులకు కార్యవర్గ సమావేశం సంతాపం ప్రకటించి నివాళులు అర్పించింది. ప్రధానకార్యదర్శి జి.ఆంజనేయులు కార్యకలాపాలపై నివేదిక ఇచ్చారు. 2024 మార్చి నుంచి 2025 ఫిబ్రవరి వరకు జమాఖర్చుల వివరాలు, 2025 మీడియా డైరీ ఆదాయ వ్యయాల నివేదికను అందజేశారు. ప్రధానకార్యదర్శి ప్రవేశపెట్టిన నివేదికపై జిల్లాల నుంచి హాజరైన ప్రతినిధులు తమ అభిప్రాయాలను వెల్లడించి నివేదికను, జమాఖర్చుల వివరాలను ఆమోదించారు. చర్చల్లో పాల్గొన్న వారిలో జయరాజ్ (చిత్తూరు), తులసి (తిరుపతి), డి.రవికుమార్ (పార్వతీపురం), కె.వేణుగోపాల్ (శ్రీకాకుళం), వి.నవీన్‌రాజ్ (కాకినాడ), గంట్ల శీనుబాబు (విశాఖపట్నం), జబీర్ (ఏలూరు), రత్నాకర్ (గుంటూరు), బి.ఎన్.ప్రసాద్ (పల్నాడు), మహేష్ (బాపట్ల), భక్తవత్సలం (ప్రకాశం), సుధాకర్ (నెల్లూరు), రవి (రాజమండ్రి), టి.మద్దులేటి (కర్నూలు), నాగేంద్ర (కర్నూలు), గోరంట్లప్ప (కర్నూలు), శంకరరావు (ఏలూరు), జయచంద్ర (ఎ.పి.బి.జె.ఎ, చిత్తూరు), కలిమిశ్రీ (ఎన్‌టిఆర్), ఎం.బి.నాథన్ (ఎన్‌టిఆర్) జిల్లాల నుంచి తమ అభిప్రాయాలను, జిల్లాల్లో తమ అనుభవాలను తెలియజేశారు.

మూడు నెలల క్రితం పురుడు పోసుకున్న చిత్తూరు జిల్లా ఫెడరేషన్ కార్యకలాపాల గురించి అక్కడ వచ్చిన స్పందన గురించి జయరాజ్, జయచంద్రలు వివరించారు. సంస్థాగత నిర్మాణంపై అధికంగా దృష్టి సారించాల్సిన అవసరం ఉన్నదని సమావేశంలో పాల్గొన్న వక్తలు ఏకాభిప్రాయంగా తమ వైఖరిని స్పష్టం చేశారు. జర్నలిస్టులపై పెరిగిన దాడులు, ఎదుర్కొంటున్న ఇబ్బందులు తదితర అంశాల గురించి సమావేశం సుదీర్ఘంగా చర్చించింది. ధర్నాలు, ఆందోళనలకు మాత్రమే పరిమితం కాకుండా ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలపై సానుకూలంగా స్పందించేందుకు వీలుగా వత్తిడి తీసుకువచ్చేందుకు వీలైన కార్యక్రమాలను చేపట్టాలని సమావేశం నిర్ణయించింది. జర్నలిస్టులకు ఇళ్ళస్థలాల కేటాయింపు, పెన్షన్ ఇచ్చే విషయమై ప్రభుత్వం నిర్దిష్టమైన వైఖరి తీసుకునేందుకు వీలుగా ఫెడరేషన్ కార్యాచరణ ఉండాలని భావించింది. అందుకు అనుగుణంగా జర్నలిస్టులను చైతన్యపరిచేందుకు, ప్రభుత్వ దృష్టిని ఆకట్టుకునేందుకు వీలుగా రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో సదస్సులు, సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించింది.

కార్యవర్గ సమావేశం తీసుకున్న నిర్ణయాలు:

1. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అన్ని రకాల సమస్యలు-వాటి పరిష్కారాలపై తగిన సూచనల కోసం విజయవాడలో రాష్ట్రస్థాయి సదస్సు మార్చి నెలాఖరులోగా జరపాలని సమావేశం నిర్ణయించింది. ఈ సదస్సులో జర్నలిస్టుల సమస్యలను ప్రతిబింబించే రీతిలో రెండు ప్రజంటేషన్లు రూపొందించాలని భావించింది. అందుకు అన్ని జిల్లాల కమిటీలు తమ సహకారాన్ని అందించాలి. జిల్లాల్లో ఇటీవల కాలంలో జర్నలిస్టులపై జరిగిన దాడులు, బెదిరింపులు, ఆందోళనలు తదితర అంశాలకు సంబంధించిన సమాచారం (ప్రింట్, విజువల్) మార్చి 15లోగా రాష్ట్ర కేంద్రానికి అన్ని జిల్లా శాఖలు పంపించాలి.

2. సంస్థాగత నిర్మాణం మరింతగా పటిష్టం చేసుకునేందుకు వీలుగా మార్చి నెలాఖరులోగా అన్ని జిల్లా శాఖలు తమ సభ్యత్వ జాబితాలను రుసుంతో సహా రాష్ట్ర కేంద్రానికి పంపాలని సమావేశం ఆదేశించింది. అన్ని జిల్లాల్లో నియోజకవర్గ కమిటీల ఏర్పాటు మార్చి నెలాఖరులోగా పూర్తి చేయాలి. ఏప్రిల్ మొదటి వారంలోగా జిల్లాల మహాసభలను పూర్తి చేయాలని

సమావేశం ఆదేశించింది. మార్చి 5వ తేదీలోగా అందుకు వీలుగా జిల్లా షెడ్యూల్ రూపొందించి రాష్ట్ర కేంద్రానికి పంపాలి. రాష్ట్ర కేంద్రం నుంచి అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు తమ వీలును బట్టి ఆయా జిల్లాల సమావేశాలకు హాజరవుతారు.

3. కేంద్ర ప్రభుత్వం అసంఘటిత రంగంలో ఉన్న కార్మికుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన ఈ-శ్రమ్ కార్డును జర్నలిస్టులు వినియోగించుకునేందుకు వీలుగా జిల్లా శాఖలు స్థానిక కార్మిక శాఖ అధికారులను సంప్రదించి కార్యక్రమ రూపకల్పన చేయాలని కార్యవర్గం కోరింది.

4. విశాఖపట్నంలో ఫెడరేషన్ రాష్ట్ర మహాసభను జరపాలని కార్యవర్గం నిర్ణయించింది. జిల్లాల మహాసభలను ఏప్రిల్ మొదటివారంలో పూర్తిచేసుకుని ఏప్రిల్ నెలాఖరులోగా మహాసభలు విశాఖలో విజయవంతంగా నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది.

5. ప్రభుత్వం అక్రిడిటేషన్ల గడువును మరో మూడు నెలలు పొడిగిస్తూ ఇచ్చిన ఉత్తర్వులను దృష్టిలో పెట్టుకుని ఎలాంటి జాప్యం లేకుండా అక్రిడిటేషన్ల జారీ ప్రక్రియను ఆరంభించి జర్నలిస్టులందరికీ కార్డులు మంజూరు చేయాలని సమావేశం కోరింది. బస్సుపాసులను కూడా రెండేళ్లపాటు కొనసాగించేందుకు వీలుగా నిర్ణయం తీసుకోవాలని ఫెడరేషన్ కార్యవర్గం ప్రభుత్వాన్ని కోరింది.

6. జర్నలిస్టులపై పెరిగిన దాడుల నేపథ్యంలో దాడుల నివారణకు వీలుగా ప్రభుత్వం రాష్ట్రస్థాయిలో హైపవర్ కమిటీని, జిల్లాలలో దాడుల నివారణ కమిటీలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసింది.

7. జర్నలిస్టుల సంక్షేమం కోసం దేశంలోని వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న పథకాలను అధ్యయనం చేసి వాటన్నింటి కంటే మెరుగైన రీతిలో జర్నలిస్టుల సంక్షేమానికి వీలైన చర్యలు తీసుకోవాలని జర్నలిస్టుల సంక్షేమానికి వందకోట్ల రూపాయలతో నిధి ఏర్పాటు చేయాలని ఫెడరేషన్ ప్రభుత్వాన్ని కోరుతోంది.

8. మీడియాలో పనిచేస్తున్నవారిపై పలు చోట్ల కేసులు నమోదవుతున్న పరిస్థితులను, ఆయా జిల్లాలు చెప్పిన సమాచారాన్ని పరిగణనలోకి తీసుకుని వార్తలుగా ప్రచురించేవాటిని ముందుగా వాట్సప్‌లలో షేర్ చేసే విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని తదనుగుణంగా జిల్లా శాఖలు జర్నలిస్టులను అప్రమత్తం చేయాలని కోరింది.

9. జిల్లాల మహాసభలు, రాష్ట్ర మహాసభల సందర్భంగా జర్నలిస్టుల మాసపత్రిక వర్కింగ్ జర్నలిస్టు సమాచార స్రవంతి ప్రత్యేక సంచికగా తీసుకువచ్చేందుకు అన్ని జిల్లా శాఖలు తమ సంపూర్ణ సహకారాన్ని అందించాలని కార్యవర్గం కోరింది.

10. అన్ని జిల్లాల్లో జిల్లా మహాసభలు నిర్వహించే సందర్భంలోనే బ్రాడ్‌కాస్ట్ మీడియాకు సంబంధించిన మిత్రులతో కలిసి ఎపి బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా కమిటీల ఏర్పాటుకు ఫెడరేషన్ జిల్లా శాఖలు సహకరించాలని కార్యవర్గం జిల్లా శాఖలను కోరింది.

కార్యవర్గ నిర్ణయాలను అమలు చేయడంలో జిల్లా శాఖలు ఎలాంటి అలసత్వం చూపకుండా ఉత్సాహంతో జిల్లాల మహాసభలను పూర్తిచేసుకుని రాష్ట్ర మహాసభ విజయవంతం చేసేందుకు సంసిద్ధులు కావాలని కోరుకుంటున్నాం.

అభివందనాలతో

భవదీయుడు

(జి.ఆంజనేయులు)

ప్రధానకార్యదర్శి



# జర్నలిస్టులకు అండగా ఏపీడబ్ల్యూజేఎఫ్

రాష్ట్రంలో జర్నలిస్టుల హక్కులను కాపాడుతూనే వారికి అండగా ఉండడమే ఏపీ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ లక్ష్యమని ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి మద్దిలేటి తెలిపారు. ఆదోని పట్టణంలోని బీమాస్ హాల్లో ఆదోని నియోజకవర్గం అధ్యక్షుడు బసవరాజు అధ్యక్షతన ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు జర్నలిస్టులకు సకాలంలో అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని, ఇళ్ల స్థలాల పట్టాలు మంజూరు చేసి ప్రభుత్వమే గృహం నిర్మించేలా చూడాలన్నారు హెల్త్ కార్డులకు ప్రీమియం ప్రభుత్వమే చెల్లించాలన్నారు. జర్నలిస్టులపై దాడులకు పాల్పడే వారి పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలన్నారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఏపీ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అహర్నిశలు కృషిచేస్తుందన్నారు మండల, నియోజకవర్గ కమిటీలు ఏర్పాటు చేసి త్వరలోనే జిల్లా మహాసభలు నిర్వహించి ఫెడరేషన్ ను క్షేత్రస్థాయిలో బలోపేతం చేస్తామన్నారు ప్రతి ఒక్కరూ ఫెడరేషన్ సభ్యత్వం తీసుకోవాలని జర్నలిస్టులకు విజ్ఞప్తి చేశారు కార్యక్రమంలో ఫెడరేషన్ గౌరవాధ్యక్షుడు నాగరాజ్ కార్యదర్శి మునెప్ప, ఉపాధ్యక్షులు ఉరుకుందప్ప మురళి వార్త బీమా మహా న్యూస్ రఘునాథ్ రెడ్డి, చంద్ర, బి ఆర్ కె వీరేష్, సుంకన్న వున్నారు.

# ఏపీడబ్ల్యూజేఎఫ్ డైరీ ఆవిష్కరించిన ఎస్పీ విక్రాంత్ పాటిల్

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మీడియా డైరీ తీసుకురావడం శుభపరిణామం అని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. ఎస్పీ కార్యాలయంలో నగర అధ్యక్షుడు శివ శంకర్ అధ్యక్షత న జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ గీతాంజలి నర్సింగ్ కలశాలల అధినేత పెరుగు విజయవర్ధన్ రెడ్డి చేతులమీదుగా రాష్ట్ర కార్యదర్శి మద్దిలేటి, రాష్ట్ర నాయకులు గోరంట్లప్ప, కె.బి శ్రీనివాసులు, ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు డి.హుస్సేన్ ,జిల్లా కన్వీనర్ నాగేంద్ర, నగర గౌరవాధ్యక్షులు శివకుమార్ ,నగర కార్యదర్శి ఎర్రమల, ఆధ్వర్యంలో డైరీ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ జర్నలిస్టులు ఐక్యతగా ఉండేలా డైరీ తీసుకురావడం మంచి పరిణామమని మరింత అభివృద్ధి చెందాలని తెలిపారు. అనంతరం గీతాంజలి నర్సింగ్ కళాశాల అధినేత పెరుగు విజయవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏడాది ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో డైరీ తీసుకురావడం ఆ సంఘం ప్రత్యేకతగా నిలిచిందని తమవంతు సహకారాన్ని ఏపీడబ్ల్యూజేఎఫ్ కు అందించడం వారికి బాసటగా ఎప్పటికి ఉంటామని తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి మద్దిలేటి, గోరంట్లప్ప, కె.బి శ్రీనివాసులు,హుస్సేన్ లు మాట్లాడుతూ దివ్యాంగుడైన జర్నలిస్ట్ బాబుతో కింద కూర్చుని ఎస్పీడైరీ ఆవిష్కరించడం చాలా గొప్ప విషయం. జర్నలిస్టులు మరింత ఐక్యతగా ఉండేలా ఏపీడబ్ల్యూజేఎఫ్ కృషి చేస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు సునీల్ కుమార్, శ్రీనివాసులు, బ్రహ్మయ్య, నగర ఉపాధ్యక్షుడు పరుష రాముడు, బాబు,

రచయిత కాలేనివాడు మంచి పాత్రికేయుడు కాలేడు. A good Journalist must be a good Prose Writer. జొనాథన్ స్విఫ్ట్, మార్క్ ట్వెయిన్, ఆరుద్ర, శ్రీశ్రీ, గోరా శాస్త్రి.. మంచి రచయితలు మంచి News Men అయ్యారు.

నా బండ బుద్ధికి అది అన్యాయం అని తోస్తేనూ, అది ఘోరం అనిపిస్తేనూ, అది పరమ అధర్మం అనిపిస్తేనూ రాసేస్తాను. నాకు ఎందుగురించైనా ఏడుపొస్తే కూడా నాకు ఏదైనా రాయాలని అనిపిస్తుంది. నాకు సంతోషంగా ఉన్నప్పుడు ఏదైనా రాయబుద్ధి అవుతుంది. రాత అనేది నా స్వంత వ్యవహారం. అందుకనే నేను ఏ రచయితల సంఘాల్లోనూ ఎప్పుడూ చేరలేదు.

Of all the things written, that which was written with Blood is Pure and Beautiful అని నమ్ముతాను. For Blood is spirit and the spirit is truth గనుక.

చెడ్డను వెక్కిరిస్తే, ప్రశ్నిస్తే నాకు సంతోషం కలుగుతుంది. అన్యాయాన్ని రచ్చకీడిస్తే నాకు సంతోషం కలుగుతుంది. రాజుగారినో సర్కారునో పొగిడితే ఎంతమాత్రం ఆనందం కలగదు.

ఎవరి ప్రభావం లేకుండా ఏ రచయితా ఉండదు. నాపై రావిశాస్త్రి ప్రభావం ఉంది. డికెన్స్‌పై షేక్స్‌పియర్ ప్రభావం ఉంది. చాసో కథలపై మొపాసా ప్రభావం ఉంది. మొపాసాపై బాల్జాక్ ప్రభావం ఉంటుంది. అది తప్పేం కాదు. ఎవరి వల్లా ప్రభావితం కాని వాడు కళాకారుడు కాదు.

తెలంగాణ ప్రజలకు తగిలినన్ని గాయాలు ఎవరికీ తగలలేదు. ఇక్కడి మట్టిలోంచి ఇంకా మరెన్నో గొప్ప రచనలు రావాలి. అందుకు మరింత తెగువ, పెంకితనం, ధైర్యం కావాలి. తమ భాషనీ, ఆచార వ్యవహారాలనీ కాపాడుకునేలా వాటిని సాహిత్యంలో ప్రతిఫలింపజేయాలి.

తెలుగు నేల మీద సాహిత్యం కానిదే ఎక్కువగా సాహిత్యంగా ప్రచారంలోకి వచ్చింది. అలా రావడానికి ఎవర్నీ తప్పు పట్టాల్సిన పని లేదు. యండమూరి వీరేంద్రనాథ్‌కి వచ్చిన పేరు గురజాడ అప్పారావుకు రాలేదంటే ఏం చెప్తాం? పేరు వేరు, యశస్సు వేరు. పుస్తకాలు అచ్చేసుకోవడం, వాటిని పట్టుకుని అందరి చుట్టూ తిరగడం నా వల్ల కాదు.

చచ్చు పడిన ప్రాంతాల నుంచి ఏమీ రావు. Bleeding Area తెలంగాణ నుంచే గొప్ప సాహిత్యం వస్తుంది. ఇక్కడున్నంత జానపద సాహిత్యం మరెక్కడా లేదు. ఇక్కడి ప్రజల జీవితాల్లో సజీవ సాహిత్యం ఉంది. ఇక్కడి జానపద గేయ సంపదే అందుకు సాక్ష్యం.

ఇప్పుడు రాయడం ఒక గొప్పతనం కాదు. ఒక బాధ్యత. బాగా రాయడం ఇంకా పెద్ద బాధ్యత. అదీ గొప్పతనం కాదు. కోయిల అన్నాక తియ్యగా పాడక చస్తుందా? కాకిని పట్టుకుని నీకు కమ్యూనిజం మీద ప్రేముంటే మనోహరంగా పాడు అని అడగటం మన తప్పు కానీ పాడలేకపోవడం కాకి తప్పు కాదు.

నాకు ప్రజలంటే ఇష్టం. కానీ నిస్సిగ్గయిన ఊరేగింపులంటే అసహ్యం. ఏ కారణం వల్లనో ఆంధ్రప్రదేశ్‌లో ఊరేగింపుల సరదా ఎక్కువ. పెళ్లాన్ని ప్రేమించడం కూడా ఓ ఉద్యమంలా చెప్పుకుంటారు. ఇది వెర్రితనం.

**(పతంజలి జయంతి సందర్భంగా ఆయన కోట్స్ కొన్ని)**

# హేలాపురి విజయ్ కన్ను మూత

ఏలూరు నుంచి వెలువడుతున్న స్థానిక ప్రముఖ దిన పత్రిక హేలాపురి న్యూస్ అధినేత దివంగత బి. ఎం. అనంద్ కుమారుడు విజయ్ గుండె పోటుతో కన్ను మూసారు. ఆయనకు ఇద్దరు సంతానం. స్ట్రోక్ రావడం తో విజయ్ చనిపోయారని తల్లి విజయ కుమారి తెలిపారు. విజయ్ మృతి పట్ల పలువురు జర్నలిస్టులు, నగర ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు. విజయ్ ఫెడరేషన్ కార్యక్రమాల్లో చురుకైన నాయకుడు, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. ఆయన మృతి పట్ల ఫెడరేషన్.రాష్ట్ర ఉపాధ్యక్షులు వి నవీనరాజ్, రాష్ట్ర కార్యదర్శి శంకర్రావు, ఎపిడబ్ల్యూ జె ఎఫ్ ఏలూరు జిల్లా అధ్యక్షులు ఎస్ డి జబీర్, కార్యదర్శి హరీష్, జిల్లా ఉపాధ్యక్షులు కే సోమశేఖర్, పెద్దలు బాలసోరి, ఏలూరు నియోజవర్గ అధ్యక్షులు జయరాం, చింతలపూడి నియోజకవర్గ అధ్యక్షులు కే చిన్నారావు, దెందులూరు నియోజకవర్గం అధ్యక్ష కార్యదర్శులు, ఎస్ రుషి రావు, టి వెంకట్రావు తదితర కమిటీ సభ్యులు తీవ్ర విచారం వేలి బుచ్చారు. వారి కుటుంబానికి ప్రఘాడ సానుభూతి తెలిపారు.





# అనారోగ్యంతో విలేకరి బాలు మృతి

విజయవాడ వన్ టౌన్ ప్రాంతానికి చెందిన విలేకరి గందు బాలసుబ్రమణ్యం (బాలు) అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన వయసు సుమారు 48 సంవత్సరాలు. భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. కొన్ని చిన్న పత్రికలలో విలేకరిగా చేశారు. బాలు మృతికి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఎన్టీఆర్ జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు కె.కలిమిశ్రీ, ఎం.బి.నాథన్‌లు సంతాపం తెలియజేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# జర్నలిస్టు వెంకటేశ్వరరావు మృతి



కొత్తపేట నియోజకవర్గంలో కొత్తపేట, రావులపాలెం మండలాల్లో సుధీర్ఘ కాలం పాటు జర్నలిస్టుగా పనిచేసే పలువురికి మార్గదర్శకంగా నిలిచిన చింతం వెంకటేశ్వరరావు మరణించారు. మూడు దశాబ్దాల పాటు ఈనాడు ,ఆంధ్రజ్యోతి పత్రిక లలో విలేకరిగా వెంకటేశ్వరరావు విశిష్ట సేవలు అందించారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని వారి కుమార్తె నివాసంలో మృతి చెందారు.. ఆయన మృతికి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ కోనసీమ జిల్లా కన్వీనర్ ఎం.శ్రీనివాస్ సంతాపాన్ని వ్యక్తం చేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# సీనియర్ జర్నలిస్టు శాంతారాం కన్నుమూత



సుదీర్ఘకాలం మీడియాలో పనిచేసిన సీనియర్ జర్నలిస్ట్ బి. శాంతారామ్ మార్చి 26వ తేదీ ఉదయం మరణించారు. తీవ్ర అనారోగ్యంతో మూడు రోజులుగా ఆయన కూకట్ పల్లి సమీపంలోని సూపర్ స్పెషలిటీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మరణించారు. శాంతారాం ఈనాడు, సుప్రభాతం, ప్రజాతంత్ర వంటి పత్రికలు, ఇండియా ఇన్ఫో డాట్‌కామ్ మున్నగు వెబ్ సైట్స్‌లో పనిచేసారు. ఆయన మృతి పట్ల నేషనల్ అలయెన్స్ ఆఫ్ జర్నలిస్టు తెలంగాణ కన్వీనర్ ఎం.ఎ.రవూఫ్ ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

# సీనియర్ పాత్రికేయుడు నరేష్ యాదవ్ మృతి



సీనియర్ పాత్రికేయుడు నరేష్ యాదవ్ (49) గుండెపోటుతో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించడం పట్ల ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మద్దిలేటి, రాష్ట్ర నాయకులు గోరంట్లప్ప, కె.బి శ్రీనివాసులు,ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు హుస్సేన్ ,జిల్లా కన్వీనర్ నాగేంద్ర,నగర గౌరవాధ్యక్షులు శివకుమార్,నగర అధ్యక్షుడు శివశంకర్,నగర కార్యదర్శి ఎర్రమల ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. నరేష్ యాదవ్ 1995 నుండి వివిధ పత్రికల్లో జర్నలిస్టుగా పనిచేశారు. 1995లో ధర్మపీఠం వార పత్రికలో మొదట విలేకరిగా పనిచేశారు. ఆంధ్రప్రభ, సూర్య పత్రికలో పనిచేశారు. ఆయన సూర్య బెల్ట్ పత్రికను స్థాపించి ఆ పత్రికకు ఎడిటర్‌గా పనిచేస్తున్నారు. కొద్ది రోజుల క్రితం ఆయనకు గుండెపోటు రావడంతో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం తరలించగా కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయనకు భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు.కుమారులు బిటెక్ చదువుతున్నారు. నరేష్ యాదవ్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.. పాత్రికేయ మిత్రుని కుటుంబానికి ఏపీడబ్ల్యూజేఎఫ్ అండగా ఉంటుందని తెలిపారు.







నాటి ఈనాడు వటపత్ర

సాయి

గుర్తుకొచ్చిందా.....

వార్త లోపలి పేజీల్లో



హైదరాబాద్‌లో మహిళా దినోత్సవ సందర్భంగా జండర్ ఈక్విటీ కౌన్సిల్ కో చైర్‌పర్సన్, సీనియర్ జర్నలిస్టు కె.మంజరిని తెలంగాణ పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క సత్కరించిన దృశ్యం




విశాఖపట్నంలో ఫెడరేషన్ నిర్వహించిన ఉగాది ఉత్సవాల సందర్భంగా జర్నలిస్టు ఉద్యమ పితామహుడు మానికొండ చలపతిరావు పుస్తక పరిచయ కార్యక్రమంలో పుస్తక రచయిత అమరయ్యను సత్కరించిన దృశ్యం



# యాభై నాలుగు ఏళ్లు

'అగ్ని
దారుల
గుండా
నడిచి
వచ్చినవాళ్లే
అత్యంత
ప్రియమైన
వాళ్లు'
హేమింగ్వే

(పద్దెనిమిది సంవత్సరాల వయసులో
దొంగతనానికి యాభై నాలుగేళ్ళు
శిక్ష అనుభవించిన నీగ్రోకవి
'యేసయ్య మ్యాథ్యూస్'కు అంకితం)

నా దివారాత్రులని గుంజుకున్నారు
నా చలన శీలతని గుంజుకున్నారు
నా జీవితాన్నే నా నుండి గుంజేసుకున్నారు
నేనొకడిని  ఉన్నానని
ప్రపంచమే మరిచిపోయింది
యవ్వన ప్రయాణ
ఉజ్వల భవిష్యత్తును చేరాలనుకుంటే
నన్ను జైలుకు చేర్చారు
నా నిర్దోషిత్వ నిరూపణకై
నేను తట్టిన ఒక్కొక్క తలుపూ
నిర్దాక్షిణ్యంగా మూసుకుంది
యాభై నాలుగు ఏళ్లుగా
ప్రతిరోజు దిగ్గున మేలుకొని
ఈ శీతల పురాతన గోడలను చూడడానికి
అలవాటు పడిపోయా..
మెల్లమెల్లగా నా కాళ్ళ కింద
స్వాతంత్రం కరిగిపోతుంటే
దిగ్భ్రాంతితో చూస్తుండిపోయా
స్నేహితుల పలకరింపులు లేవు
కుటుంబ ప్రేమలేవు
నేకన్న కలలన్నీ
ఒక్కొక్కటిగా గుంజేసుకుంటుంటే
వేడి పెనం మీద
ఆవిరైపోతున్న బిందువునయ్యాను
అయినా సరే
వాళ్లునా జీవితాన్నయితే గుంజేసుకున్నారు
కానీ నా సంగీతాన్ని కాదు
నన్ను నేను నిలబెట్టుకోవడానికి
ప్రపంచానికి నా ఉనికిని చాటుకోవడానికి
గాఢాంధకారంలో కూడా
నేను పాటెత్తుకున్నా
ఊసర క్షేత్రంలో నేను
కొత్తగా మొలకెత్తడం నేర్చుకున్నా
సెల్ ఒంటరి నా విశాల వేదిక అయింది
నా గొంతు ఒక వాయిద్యమైంది
పిట్టలు, పూలు, ఖైదీలు నా శ్రోతలయ్యారు
పాట నన్ను నిలబెట్టింది
ప్రపంచం నన్ను గుర్తించింది
ఇప్పుడు
ఈ శరీరంలో
అంగాంగమూ క్షీణించిన వేళ
నా బక్క చిక్కిన వేళ్ళు
గిటార్ మీద తచ్చాడుతుంటే
మీ ముందు నిలిచాను.
'ఇప్పుడు ఏం పాడబోతున్నారు'
అడిగాడొకడు
'మానవుడజేయుడు
మొక్కవోని ఆశయమే దారి దీపం'
పాటందుకున్నాను
గాలికి ఊగే వరి చేనుల
సభంతా పరవశించింది..

– ఉదయమిత్ర